V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

సోమవారం
30-09-2024

సంపుటి : 01 । సంచిక : 148 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



## సిరియాపై అమెరికా దాడులు

### 37 మంది ఉగ్రవాదులు హతం!

లెబనాన్ లోని హెజ్ బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ వరుస దాడుల పరిణామాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికంగా యుద్ధ విస్తరణ భయాల నడుమ.. అటు సిరియాలో అమెరికా బలగాలు విరుచుకుపడ్డాయి. వైమానిక దాడుల్లో 37 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అగ్రరాజ్యం ప్రకటించింది. వారంతా ఇస్లామిక్ స్టేట్ గ్రూప్, ఆల్‌ఖైదా అనుబంధ సంస్థలకు చెందినవారేనని తెలిపింది. మృతుల్లో ఇద్దరు కీలక నేతలు కూడా ఉన్నట్లు వెల్లడించింది.

2



## దివ్యాంగ పిల్లల సమస్యలపై న్యాయ వ్యవస్థ దృష్టి పెట్టాలి

- పరిష్కారానికి 'రెస్టొరేటివ్ జస్టిస్ విధానం' ప్రవేశపెట్టడం ఓ మార్గం
- వ్యవస్థలు ఆ బాలలకు సాధికారత కల్పించేలా ఉండాలి
- సీజేఐ డీవై చంద్రచూడ్

**ఢిల్లీ:** పోలీస్‌స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ మొత్తం దివ్యాంగ పిల్లల సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కారంపై దృష్టి సారించాలని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్‌పై తొమ్మిదో జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది. మిగతా2లో...

## మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలం

వారి ఆరోగ్య సంరక్షణకు కట్టుబడి ఉన్నాం

అందుకోసం మరిన్ని ఆస్పత్రులు నిర్మిస్తాం

'పింక్ పవర్ రన్' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం

విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన రేవంత్ రెడ్డి

> మహిళలుఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన 'పింక్ పవర్ రన్' చాలా గొప్ప కార్యక్రమమని కొనియాడారు. మహిళా సాధికారత కోసం రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోందని వివరించారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పింక్ పవర్ రన్ 2024' కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.



**విశ్వంభర, హైదరాబాద్:** మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి సాధికారతతో పాటు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలమని, సమాజ శ్రేయస్సుకు అదే పునాది అన్నారు. మిగతా2లో...

## తల్లి పేరుతో మొక్కను నాటడం

# సూపర్ హిట్

### 'ఏక్ పేడ్ మా కే నామ్' అనేది సెంటిమెంట్‌తో కూడిన అంశం



దీనిలో తెలంగాణ ప్రజలు కొత్త రికార్డు సృష్టించారు

అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువగా మొక్కలను నాటారు

ప్రశంసలు కురిపించిన ప్రధాని

80 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించాం

నీటి సంరక్షణకు అనేక కార్యక్రమాలు చేపట్టాం

20 వేల భాషలకు భారత్ పుట్టినిల్లు

భాషల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

'మేకిన్ ఇండియా' ప్రారంభించి పదేళ్లు పూర్తయింది

దీనిద్వారా ప్రతి రంగంలోనూ ఎగుమతులు పెరిగాయి

మన్ కీ బాత్ ఈ 114వ ఎపిసోడ్ ప్రత్యేకమైనది

ఈ కార్యక్రమం సామూహిక శక్తిని ప్రదర్శించే ప్రత్యేక వేదికగా మారింది

ప్రజల ప్రయత్నాలు, స్ఫూర్తిదాయకమైన కథనాలను చూపిస్తోంది

**ఢిల్లీ:** మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్' కార్యక్రమం 114వ ఎపిసోడ్లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజల ప్రయత్నాలు, స్ఫూర్తిదాయకమైన కథనాలను మన్ కీ బాత్ చూపిస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు పూర్తిచేసుకోనున్న నేపథ్యంలో ఈ ఎపిసోడ్ తనకు భావోద్వేగమైనదని అన్నారు. సామూహిక శక్తిని ప్రదర్శించే ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం మారిందన్నారు.మన్ కీ బాత్ ద్వారా తన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియాకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మిగతా2లో...

> ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ప్రజలపై ప్రశంసలు కురిపించారు. తాజాగా తన 114వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన చాలా అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మెచ్చుకున్నారు. అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువగా మొక్కలను నాటడం ద్వారా తెలంగాణ ప్రజలు కొత్త రికార్డు సృష్టించారని అన్నారు. తెలంగాణతోపాటు ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కూడా రికార్డు సాధించాయని పేర్కొన్నారు.



2

## అభివృద్ధి, స్వేచ్ఛకు ప్రాధాన్యత

ఆస్తులు కాపాడడం ప్రభుత్వ బాధ్యత

అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి

శాన్ ఫ్రాన్సిస్కో లో తెలుగు కమ్యూనిటీ మీట్ అండ్ గ్రీట్

సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీపై లోతైన విచారణ చేస్తాం

అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేస్తున్నారు.

సిట్ చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి



9

## ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలా పనిచేయాలి

ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కానివ్వొద్దు

సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం

తహశీల్దార్ల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

2

## అట్టహాసంగా ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం

7

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లు కూల్చడమేనా?

- హైడ్రా పేరిట వారి బతుకులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోంది
- తీవ్ర వ్యతిరేకత వస్తున్నా ప్రభుత్వ తీరు మారడం లేదు
- మూసీ ప్రక్షాళన పేరిట ఇళ్లను కూల్చేందుకు కుట్రలు
- పేద ప్రజలకు బీజేపీ అండగా ఉంటుంది: బండి సంజయ్

2





### నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 115 | ₹ 137 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 199 | ₹ 226 |

## అక్టోబర్ 2న కొత్త రాజకీయ పార్టీ



- ప్రకటించిన ప్రశాంత్ కిషోర్
- ఈ పార్టీకి నాయకుడిగా ఉండను
- ప్రజలు నాయకత్వ పాత్ర పోషించాలి

**పాట్నా:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్‌లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు. 'జన సురాజ్' పేరుతో బీహార్‌లో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్ కిషోర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

# నగరం రోదిస్తోంది

## ప్రజల గుండెలు పగిలి, గూళ్లు చెదిరాయి

ఆడబిడ్డలు ఆవేదనతో గుండెలు బాదుకుంటున్నారు

నీ ధనదాహానికి బలవుతున్న జీవితాలు లక్షల్లో ఉన్నయ్ చీఫ్ మినిష్టర్

నీ అవసరానికి ఎంత నీచానికైనా తెగిస్తావ్ అని మరోమారు నిరూపించావ్

సీఎం రేవంత్ రెడ్డిపై ఫేస్‌బుక్ వేదికగా విరుచుకుపడ్డ కేటీఆర్



**విశ్వంభర, హైదరాబాద్:** నీయొక్క రూ.1.50లక్షలకోట్ల మూసీ ధన దాహానికి నగరంలో లక్షల జీవితాలో బలవుతున్నాయ్ మిస్టర్ చీఫ్ మినిష్టర్ అంటూ సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరం గుండెలు పగిలి, గూళ్లు చెదిరి.. ఆడబిడ్డల ఆవేదనలు, ఇంటిపెద్దల శాపనార్ధాలతో నగరం రోధిస్తుందన్నారు. రెక్కలు, ముక్కలు చేసి కలల కుటీరాలను నిర్మించి కన్న బిడ్డలకు ఇవ్వలేకపోతున్నా అని ఒక తల్లి.. అమ్మలాంటి ఇల్లు వదిలి వేరే దిక్కు ఎలా పోతాం అంటూ మరో తండ్రి గుండెలు బాదుకుంటున్నారన్నారు. ఆడబిడ్డకు కట్నంగా ఇచ్చే ఇల్లు కూలుస్తారేమో అని ఓ తల్లి ఆత్మహత్య చేసుకున్న చేసుకుందని. మిగతా2లో...

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీజేఐ డీవై చంద్రచూడ్



**విశ్వంభర, తిరుమల:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఆయనకు టీటీడీ ఈవో శ్యామలరావు స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ చంద్రచూడ్ గర్భాలయంలో శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రంగనాయకుల మండపంలో ఆయన కుటుంబ సభ్యులకు పండితులు ఆశీర్వచనాలిచ్చారు. తితిదే ఈవో ఆయనకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## దివ్యాంగ పిల్లల సమస్యలపై న్యాయ వ్యవస్థ దృష్టి పెట్టాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ కార్యక్రమంలో సీజేఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు శారీరక సవాళ్లతో పాటు, సమాజంలో ప్రబలంగా ఉన్న పక్షపాతం, మూస పద్ధతులు, అపోహలను ఎదుర్కోవాల్సి ఉందన్నారు. దివ్యాంగ పిల్ల సమస్యలను న్యాయవ్యవస్థ అర్థం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ ఈ పిల్లల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేలా చూడాలన్నారు.

**'రెస్టోరేటివ్ జస్టిస్ విధానం' ఓ మార్గం..**

సమస్యల పరిష్కారానికి 'రెస్టోరేటివ్ జస్టిస్ విధానం' ప్రవేశపెట్టడం ఓ మార్గమన్నారు. న్యాయ సమస్యలను ఎదుర్కొంటున్న పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వడం, చదువు చెప్పడం, వృత్తి శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని జువెనల్ జస్టిస్ చట్టం చెబుతుందన్నారు. దివ్యాంగ పిల్లలు అభివృద్ధి కోసం ఆయా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగ పిల్లల గురించి మాట్లాడే సమయంలో ఇంటర్ సెక్షనాలిటీ భావనను తోసిపుచ్చలేమన్నారు. లింగం, కులం, జాతి, సామాజిక ఆర్థిక హోదావంటి గుర్తింపునకు వైకల్యం అడ్డుగీత గీస్తున్న ఆయన.. దాంతో దివ్యాంగ పిల్లలు మరింత వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

**బాలలకు సాధికారత కల్పించేలా ఉండాలి..**

ఈ పరిణామాలు భవిష్యత్‌లో భయంకరమైన ప్రభావం చూపుతుందని.. ఈ క్రమంలో వారి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యవస్థలు ఆ బాలలకు సాధికారత కల్పించేలా ఉండాలని జస్టిస్ డీవై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అవసరాలను చాలా సందర్భాల్లో వ్యక్తిగత అవసరాలుగానే చూస్తున్నామన్న ఆయన.. సామాజిక బాధ్యతగా చూడడం లేదన్నారు. వ్యవస్థలు వారి అవసరాలను తీర్చలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగ పిల్లలకు అదనపు రక్షణ లభించేలా రాష్ట్రాలు చూడాలన్నారు. యూనిసెఫ్ ఇండియా సహకారంతో సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఈ జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది.

## సిరియాపై అమెరికా దాడులు..



**వాషింగ్టన్:** సిరియాలో అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. దాడుల్లో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్, ఆల్‌ఖైదాకు చెందిన 37 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. పలు ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపినట్లు అమెరికా సైన్యం ప్రకటించింది. వాయువ్య సిరియాపై దాడి చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. అల్‌ఖైదా అనుబంధ 'హుర్రాస్ అల్-దీన్ గ్రూప్'నకు చెందిన ఓ సీనియర్ ఉగ్రవాదితోపాటు మరో ఎనిమిది మందిని లక్ష్యంగా చేసుకుని వాయువ్య సిరియాపై దాడి చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఆ సీనియర్ ఉగ్రవాది స్థానికంగా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే, సెంట్రల్ సిరియాలోని ఐసిస్ శిక్షణా శిబిరంపై సైతం సైనిక దాడి చేసినట్లు తెలిపింది. ఈ ఘటనలో 28 మంది ఉగ్రవాదులను అంతమొందించినట్లు చెప్పింది.. ఇందులో నలుగురు సిరియా నేతలు ఉన్నారని చెప్పింది. తాజా దాడులతో ఐసిస్ శక్తిసామర్థ్యాలు దెబ్బతిన్నట్లు అమెరికా ప్రకటించింది. అమెరికా ప్రయోజనాలతో పాటు మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలను అడ్డుకునేందుకు వైమానిక దాడి నిర్వహించినట్లు చెప్పుకొచ్చింది. తమ ప్రయోజనాలకు విఘాతం కలిగించే, మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించేవారిని సహించబోమని తెలిపింది. ఇదిలా ఉండగా.. గతంలో స్థానికంగా పెద్దఎత్తున భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకున్న ఐసిస్ గ్రూప్ మళ్లీ పడగ విప్పకుండా అడ్డుకునేందుకుగాను సిరియాలో అమెరికా ప్రస్తుతం దాదాపు 900 మంది భద్రత సిబ్బందిని మోహరించింది. యూఎస్ దళాలు ఈశాన్య సిరియాలోని కుర్దిష్ నేతృత్వంలోని సిరియన్ డెమొక్రటిక్ దళాలకు సలహాలు ఇవ్వడంతో పాటు సహాయం చేయనున్నాయి. ఇప్పటికే గాజా, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు దిగుతున్నది. దీంతో పశ్చిమాసియాలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. హమాస్, ఇజ్బొల్లాను అంతమొందించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తున్నది. తాజాగా అమెరికా సైతం సిరియాపై దాడి చేయడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## అక్టోబర్ 2న కొత్త రాజకీయ పార్టీ

**(మొదటి పేజీ తరువాయి)**

'అక్టోబరు 2న కొత్త పార్టీ 'జన సూరజ్'తోపాటు నాయకత్వ ప్రకటన గురించి మీరు తెలుసుకుంటారు. నేను నాయకుడిని కాదు. నాయకుడు కావాలని ఎప్పుడూ ఆశించలేదు. అక్టోబర్ 2న ఏర్పాటవుతున్న ఈ పార్టీకి నేనెప్పుడూ నాయకుడిగా ఉండను. ప్రజలు నాయకత్వ పాత్ర పోషించాల్సిన సమయం ఇది' అని అన్నారు. కాగా, 2022 అక్టోబర్ 2న చేపట్టిన 'జన సూరాజ్' పాదయాత్ర మొదటి దశలో భాగంగా బీహార్‌లో 60 శాతం ప్రాంతాలను పూర్తి చేసినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. ఈ యాత్రకు నిర్ణీత రోజులు లేదా కిలోమీటర్ల సంఖ్య లేదన్నారు. ప్రధానంగా మూడు ఉద్దేశాలు నెరవేర్చడం కోసం బీహార్‌లోని ప్రతి మూలకు వెళ్లాలన్నది తన లక్ష్యమని చెప్పారు.మరోవైపు కొత్త పార్టీ ఏర్పాటు తర్వాత కూడా తన పాదయాత్ర ఆగదని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. మరో ఏడాది లేదా రెండేళ్ల వరకు ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీహార్ సవాళ్లకు పరిష్కారాలతో రెండో దశ యాత్ర ప్రణాళికను 2025 ఫిబ్రవరి లేదా మార్చిలో వెల్లడిస్తానని అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లు కూల్చుడమేనా?

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరిట పేదల బతుకులతో ఆటలాడుతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. నిన్నామొన్నటి వరకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలోని ఇళ్లను కూల్చిన ప్రభుత్వం.. ఇప్పుడు మూసీ ప్రక్షాళన పేరిట ఆ నది పరీవాహక ప్రాంతాల్లోని ఇళ్లను కూల్చేందుకు కుట్ర పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని బీజేపీ నాయకులను దాటిన తర్వాతే కూల్చివేతల జోలికి వెళ్లాలని హెచ్చరించారు. హైడ్రా విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.



**తీవ్ర వ్యతిరేకత వస్తున్నా ప్రభుత్వ తీరు మారడం లేదు..**

ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నా హైడ్రా, ప్రభుత్వ తీరు మారడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో నరేంద్ర మోదీ ఫొటో ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న బండి సంజయ్, మోదీ దేశానికి చేసిన సేవ, ఆదర్శ జీవితాన్ని తెలిపే విధంగా ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి రోజు స్వేచ్ఛ సేవా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణలో ప్రజలు హైడ్రా కూల్చివేతల వల్ల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మరోవైపు గ్రామాల్లోని సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడం లేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎలా మోసం చేసిందో, కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో మోసం చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. హైడ్రా వల్ల ఏదో జరుగుతుందని భావించామని, ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లు కూల్చడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా కూల్చివేతలకు తాము వ్యతిరేకం కాదని, చేపట్టే విధానాన్నే తప్పు పడుతున్నామని స్పష్టం చేశారు.

**హామీల అమలు పక్కనపెట్టారు..**

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం పక్కనపెట్టి, హైడ్రా పేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ పేదల ఇండ్లను ప్రభుత్వం కూలుస్తుందన్నారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిందని, హైడ్రా వల్ల తెలంగాణ అధోగతి పాలైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పేదల ఇండ్లు కూల్చడాన్ని బీజేపీ ఖండిస్తుందని, ప్రభుత్వానికి వ్యతిరేఖంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. బీజేపీ నాయకులను దాటిన తర్వాతే హైడ్రా కూల్చివేతల జోలికి వెళ్లాలని హెచ్చరించారు. హైడ్రా విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

**అక్టోబర్ 2 ఖాదీ వస్త్రాలు వేసేకునే కార్యక్రమం..**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు చేస్తామని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తెలిపారు. పుట్టిన రోజు కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే రక్తదాన శిబిర కార్యక్రమాలు చేశామని, హెల్త్ క్యాంపుల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు ఖాదీ వస్త్రాలను వేసుకునే కార్యక్రమాలను చేపడతామని ఆయన చెప్పారు. దేశాన్ని నరేంద్ర మోదీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలం

**(మొదటి పేజీ తరువాయి)**

మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తామని, సంబంధిత వ్యవస్థలను బలోపేతం చేస్తామని తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సుధా రెడ్డి ఫౌండేషన్ నేతృత్వంలో గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన 'పింక్ పవర్ రన్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని సీఎం తెలిపారు. వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీటవేస్తోందని అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు సుధారెడ్డి పౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సుధారెడ్డికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పింక్ పవర్ 5కె, 10కె రన్‌లో గెలుపొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి , వివిధ శాఖల ఉన్నతాధికారులు, పలువురు వైద్యులు, సుధా రెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.




**'పింక్ పవర్ రన్'ను ప్రారంభించిన దామోదర రాజనర్సింహా...**

ఎంఈ ఈఎల్, సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 3,5,10కిలో మీటర్ల మారథాన్‌లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమైన మారథాన్‌ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోద ర రాజనర్సింహ జెండా ఊపి ప్రారంభించారు. బ్రెస్ట్ (రొమ్ము) క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ పరుగు నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభమైన మారథాన్ ఓల్డ్ ముంబయి జాతీయ రహదారి, ఐఎస్‌బీ రోడ్, టిఎన్‌ఓ కాలనీ మీదుగా కొనసాగి తిరిగి స్టేడియంకి చేరింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పిల్లల, పెద్దల వరకు అందరూ గులాబీ రంగు దుస్తుల్లో ముస్తాబై పక్షి రూపంలో భారీ మానవహారంగా ఏర్పడి గిన్నిస్ వరల్డ్ రికార్డులో చేరేందుకు ప్రయత్నించారు. యువత ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొంది.

## తల్లి పేరుతో మొక్కను నాటడం సూపర్ హిట్

**(మొదటి పేజీ తరువాయి)**

సాధారణంగా మసాలాలేని కంటెంట్ను ప్రజలు పట్టించుకోరనే అభిప్రాయం ఉండేదని.. ఈ కార్యక్రమం ఆ అభిప్రాయాన్ని మార్చేసిందన్నారు. స్ఫూర్తిమంతమైన కథలు, ప్రేరణ పొందే వ్యక్తులకు సంబంధించిన విషయాలు తెలుసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు.

**తెలంగాణ ప్రజలపై మోదీ ప్రశంసలు..**

ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ప్రజలపై ప్రశంసలు కురిపించారు. తాజాగా తన 114వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన చాలా అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మెచ్చుకున్నారు. అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువగా మొక్కలను నాటడం ద్వారా తెలంగాణ ప్రజలు కొత్త రికార్డు సృష్టించారని అన్నారు. తెలంగాణతోపాటు ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కూడా రికార్డు సాధించాయని పేర్కొన్నారు. దంతా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా జరిగిందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ జూన్‌లో ఈ పిలుపు ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి, దానికి తల్లి పేరు పెట్టాలని సూచించారు. అలా 'ఏక్ పేడ్ మా కే నామ్' పుట్టింది. దీన్ని అన్ని రాష్ట్రాలూ అమలు చేశాయి. గత బుధవారం నాటికి దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటడం ద్వారా లక్ష్యాన్ని సాధించామని కేంద్ర పర్యావరణ శాఖ తెలిపింది. 'ఏక్ పేడ్ మా కే నామ్' అనేది సెంటిమెంట్‌తో కూడిన అంశం.. 'తల్లిని గౌరవిస్తూ తల్లి పేరుతో మొక్కను నాటడం అనేది సెంటిమెంట్‌తో కూడిన అంశం. అందుకే దేశ ప్రజలు బాగా కనెక్టయ్యారు. మొక్కల్లో అమ్మను చూసుకుంటున్నారు. ఈ కారణంగా దేశవ్యాప్తంగా కొత్త మొక్కలు పుట్టాయి. తగ్గిపోతున్న వన సంపద మళ్లీ పెరుగుతోంది.' అని ప్రధాని చెప్పారు. మన పర్యావరణాన్ని కాపాడుకోవాలనే భావన ప్రజల్లో బలంగా ఉందని, అందుకే ఈ ఉద్యమం సూపర్ హిట్ అవుతోందని అన్నారు.'తల్లి పేరిట మొక్క' కార్యక్రమం పేరిట గుజరాత్‌లో 15 కోట్లకు పైగా, యూపీలో 26 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు తెలిపారు.

**నీటి సంరక్షణ ఎంత కీలకమో వర్షాకాలం సూచిస్తుంది..**

నీటి నిర్వహణ గురించి ప్రస్తావించిన మోదీ.. నీటి సంరక్షణ ఎంత కీలకమో వర్షాకాలం సూచిస్తుందని చెప్పారు. నీటి సంరక్షణకు అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

**భాషలను పరిరలక్షించాలి..**

20 వేల భాషలకు భారత్ పుట్టినిల్లు అని పేర్కొన్న మోదీ.. దేశంలో వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. క్రియేట్ ఇన్ ఇండియాలో భాగస్వామ్యం కావాలని నూతన ఉత్పత్తుల తయారీదారులకు మోదీ పిలుపునిచ్చారు.

**మేకిన్ ఇండియాకు పదేళ్లు పూర్తి...**

భారత్ ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న 'మేకిన్ ఇండియా' కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు పూర్తయిందని ప్రధాని అన్నారు. దీంతో ప్రతి రంగంలోనూ ఎగుమతులు పెరిగాయని, విదేశీ సంస్థాగత మదుపరులను ఆకర్షించడంలో ప్రభుత్వం పురోగతి సాధించిందన్నారు. ఈ కార్యక్రమం స్థానిక తయారీదారులకు సాయపడిందన్నారు. రానున్న పండుగ సీజన్లో స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రజలకు పిలుపిచ్చారు. ఇదిలా ఉండగా.. 2014 అక్టోబర్ 3న తొలిసారి మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.

## ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలా పనిచేయాలి

**విశ్వంభర, హైదరాబాద్:** సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన 33 జిల్లాల తహశీల్దార్లతో ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు."రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం. తహశీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమీక్షిస్తాం. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలా పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. ప్రభుత్వంలోని అన్ని శాఖలకంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనది. అన్ని సందర్భాల్లో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారు. రాష్ట్రంలో మొత్తం 972 మంది తహశీల్దార్లు ఉన్నారు.. గ్రామ, మండల స్థాయిలో ఉండే సమస్యలు, ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను



తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశాం. రెవెన్యూ చట్టాల సవరణకు.. క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలపై మీరు ఇచ్చే సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం" అని పొంగులేటి తెలిపారు.

## అభివృద్ధి, స్వేచ్ఛకు ప్రాధాన్యత

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** అభివృద్ధి, స్వేచ్ఛ ప్రధాన అంశాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సదరన్ కాలిఫోర్నియా తెలుగు కమ్యూనిటీ, స్థానిక కాన్సుల్ జనరల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గతంలో ఫ్యూడల్ మనస్తత్వంతో బందీ చేయబడిన రాష్ట్రాన్ని పూర్తి స్వేచ్ఛయుత రాష్ట్రంగా మార్చామని.. భవిష్యత్తులో ఈ విధానం కొనసాగుతుందని తెలిపారు. ఎవరు ఏ భావజాలానైనా వ్యక్తపరిచే వాతావరణాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పరిచామని వివరించారు. అమెరికాలో స్థిరపడిన తెలుగు వారి మేధస్సు అంతా తెలంగాణ రాష్ట్రం తో పాటు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఏమాత్రం అవకాశం ఉన్న ఉపయోగపడాలని.. తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టి అభివృద్ధిని పరుగులు పెట్టించాలని వారిని కోరారు.

**ఇళ్ల నిర్మాణం పేరిట రాళ్లు కనుమరుగైపోయాయి..**

హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్... ఇళ్ల నిర్మాణం పేరిట రాళ్లు కనుమరుగైపోయాయి. లేక్స్ కబ్జా చేసి ఇల్లు కట్టుకున్నారు. పార్కులు లేకుండా పోయాయి. లేక్స్ లేకపోతే వరదలు వచ్చినప్పుడు ఇటీవల విజయవాడ నగరం వరదలో చిక్కుకుపోయిన పరిస్థితులు హైదరాబాదులోనూ ఏర్పడతాయి. నది గర్భంలో ఇల్ల నిర్మాణాలు చేస్తున్నారు. వీటిని ఇప్పటికీ ఆపకపోతే భవిష్యత్తు తరాలకు పెద్ద ప్రమాదం వాటిల్లుతుంది. హైదరాబాద్ కి ప్రాణాంతకంగా మారుతుంది. పేదవాళ్లను అడ్డంపెట్టి బిల్డర్స్ నిర్మాణాలు చేపట్టి వ్యాపారం చేస్తున్నారు.ప్రజల ధన, మానప్రాణాలతో పాటు ఆస్తులు కాపాడడం కూడా ప్రభుత్వం బాధ్యత. అందులో భాగంగా చెరువులను రక్షించేందుకు భవిష్యత్తు తరాలను అందించేందుకు తెలంగాణ రాష్ట్రంలో చర్యలు చేపట్టాం. వందల చెరువులు కనపడకుండా పోయాయి. కనీసం చెరువు గర్భంలో కట్టుకోకుండా అయినా ఆపాలి అనేది మా ప్రభుత్వం ఆలోచన అన్నారు. మూసీ నదిలో మంచినీరుపారించడం పార్కులు తయారు చేయాలనేది ప్రభుత్వం ఆలోచన. మూసీ పునర్జీవం కార్యక్రమంలో భాగంగా నిర్వాసితులకు పూర్తి అవగాహన కల్పించి పునరావాస చర్యలు చేపడుతున్నాం. వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, వారి పిల్లలు చదువుకునేందుకు అవకాశం కల్పించడం, వారి ఆరోగ్యానికి సంబంధించిన జాగ్రత్తలు చేపట్టడం.. వారంతా మంచి వాతావరణంలో బతికేలా చూడడమే ప్రభుత్వ ఉద్దేశం. మూసీ నది పరివాహక ప్రాంతంలో కుటుంబాలు ఆరోగ్యంగా జీవించేందుకు ఆ నదిని తీర్చిదిద్దాలనేది ప్రభుత్వం ఆలోచన. కలుషితమైన మూసీ నదిలో జీవించడం ఎవరికి కూడా మంచిది కాదు అన్నారు. రాష్ట్రంలోని వనరులను గుర్తించి పద్ధతి ప్రకారం వినియోగిస్తాం, రాష్ట్రంలో విద్య, వైద్యం, సేవా రంగాలను తీర్చిదిద్దుతామని, రాష్ట్రసమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతోపాటు, సింగరేణి సీఎండీ బలరాం నాయక్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు

## నగరం రోధిస్తోంది..


**(మొదటి పేజీ తరువాయి)**

భార్య కడుపుతో ఉన్నా కనికరించరా అంటూ భర్త ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడన్నారు.నాడు రైతుల ప్రయోజనం కోసం 30వేల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే రిజర్వాయర్ నిర్మాణం విషయంలో 20 కార్లతో రైతులను రెచ్చగొడుతూ శవాలపై పేలాలు ఏరుకున్న సన్నాసి ఇప్పుడు ఎక్కడ పన్నావ్ అంటూ ధ్వజమెత్తారు. నాడు ఆలా నేడు ఇలా.. నీ అవసరానికి ఎంత నీచానికైనా తెగిస్తావ్ అని మరోమారు నిరూపించావ్ అంటూ ఘాటుగా స్పందించారు. మహా నగర ప్రజలు అధైర్యపడొద్దు ఇప్పుడు జరుగుతున్న ఈ ధ్వంసంలో తొందరపడి మీ ప్రాణాలను బలితీసుకోవద్దన్నారు. న్యాయ స్థానాలు ఉన్నాయని.. మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ, తాము ఉన్నామని ఫేస్‌బుక్ వేదికగా ప్రకటించారు. ఇదిలా ఉండగా.. జ్వరంతో బాధపడుతున్న కేటీఆర్ కోలుకున్నారు. సోమవారం నుంచి మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించనున్నారు.

## ఆ కూల్చివేతలకు.. హైడ్రాకు సంబంధం లేదు

**కమిషనర్ రంగనాథ్**

**విశ్వంభర, హైదరాబాద్:** సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ చెరువులో కూల్చివేతలు హైడ్రా చేపట్టలేదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఆ కూల్చివేతలకు హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. "మల్కాపూర్ చెరువులో కూల్చివేతలను హైడ్రాకు ముడిపెడుతూ సామాజిక మాధ్యమాల్లో వార్తలు రావడం విచారకరం. హైడ్రా ఇలాంటి తప్పుడు వార్తలను ఖండిస్తోంది. అక్కడ హోర్డింగ్ కారణంగా గాయమై చనిపోతే.. హైడ్రా బలితీసుకుంది అని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడం దురదృష్టకరం. కూల్చివేతలన్నీ హైడ్రాకు ముడిపెట్టవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం" అని కమిషనర్ రంగనాథ్ కోరారు.



## నేడు డిప్యూటీ సీఎంగా

# ఉదయనిధి స్టాలిన్ ప్రమాణం..!

**చెన్నై :** తమిళనాడు కేబినెట్ పునర్వ్యవస్థీకరణ సోమవారం జరుగనున్నది. అందరూ ఊహించిన విధంగానే డీఎంకే అధినేత స్టాలిన్ తన తనయుడు ఉదయనిధికి డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించనున్నారు. ఇప్పటికే మంత్రివర్గం కూర్పుపై స్టాలిన్ గవర్నర్‌కు లేఖ రాశారు. కేబినెట్‌లోని ముగ్గురు మంత్రులను పక్కనపెట్టారు. వారి స్థానంలో నలుగురిని మంత్రులుగా తీసుకోనున్నారు. ఇందులో ఇద్దరు కొత్త ముఖాలకు చోటు కల్పించారు. డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్ ప్రమాణం స్వీకారం చేయనున్నారు. మంత్రులుగా ఉన్న సెంజీ మస్తాన్, మనో తంగరాజ్, రామచంద్రన్‌లను తొలగించగా.. చెహియాన్, రాజేంద్రన్‌కు కొత్తగా బాధ్యతలు అప్పగించనున్నారు. సెంథిల్ బాలాజీ, నాజర్‌లకు మళ్లీ కేబినెట్ బెర్తులు కట్టబెట్టారు. అటవీశాఖను విద్యాశాఖ నుంచి పొన్ముడికి అప్పగించారు. పర్యావరణ మంత్రి మెయ్యనాథ్‌కు సంక్షేమశాఖను అప్పగించారు. ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న పొన్ముడికి అటవీశాఖను అప్పగించారు. సంక్షేమశాఖ మంత్రిగా ఉన్న రాజకన్నపన్‌కు



డెయిరీశాఖ, అటవీశాఖ మంత్రి మతివేందన్‌కు ఆదిద్రవిడ సంక్షేమశాఖలను కేటాయిస్తూ నిర్ణయించారు. ద్రావిడ సంక్షేమశాఖ మంత్రిగా కొనసాగుతున్న కయల్విజికి మానవనరుల బాధ్యతలను ఇచ్చారు. స్టాలిన్ ప్రస్తుత కేబినెట్‌లో మంత్రిగా కొనసాగుతున్నారు. స్టాలిన్ కొత్తగా పంచాయతీ సమావేశాలను విజయవంతంగా అమలు చేశారు. 2019లో స్టాలిన్ ఉదయనిధిని యూత్ సెక్రెటరీ బాధ్యతలు అప్పగించారు. ఆ సమయంలో రాష్ట్రంలో అన్నాడీఎంకే పార్టీ అధికారంలో ఉన్నది. స్టాలిన్ ప్రజాసేవలో చురుగ్గా పాల్గొన్నారు. వివిధ నిరసన కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ఉదయనిధి పోటీ చేశారు. తిరువల్లికేణిచేపాక్కం నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధికారాన్ని హస్తగతం చేసుకున్నది. ఆ సమయంలో ఉదయనిధి మంత్రివర్గంలో అవకాశం దక్కలేదు. 2022లో కేబినెట్ విస్తరణలో మంత్రి పదవిని కేటాయించారు. యువజన సంక్షేమం, క్రీడాశాఖల బాధ్యతల అప్పగించారు. గతకొంతకాలంగా డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేసే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. ఊహించిన విధంగానే స్టాలిన్ తన తనయుడికి డిప్యూటీ సీఎంగా నియమించారు. సోమవారం జరిగే కార్యక్రమంలో గవర్నర్ ప్రమాణం చేయించనున్నారు.

## శ్రీ సాయి మహానుభావ జాతీయ ఉత్తమ సేవా పురస్కారాలు



**విశ్వంభర, పల్నాడు :** పల్నాడు జిల్లా జయజయ చిలకలూరి పేటలో జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీసాయి మహానుభావ జాతీయ ఉత్తమ సేవా పురస్కారం 2024 దత్తసాయి సన్నిధిలో ఘనంగా నిర్వహించారు. శ్రీ షిర్డీ సాయి 189వ జన్మదినం సందర్భంగా జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలుకలూరి పేట మాజీ ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లరావు హాజరయ్యారు. ఉత్తమ సేవలందించిన కళాకారులకు పత్తిపాటి పుల్లరావు సమక్షంలో శ్రీ సాయి మహనుభావ జాతీయ ఉత్తమ సేవ పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం దేవుని ఉప్పలపాడు గ్రామానికి చెందిన గాయని వరలక్ష్మి ఉత్తమ సేవా పురస్కారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డు అందుకుంది. కళాకారులను సర్టిఫికెట్, మెమెంటో అందించి శాలువాతో సత్కరించారు. అలాగే కార్యక్రమ నిర్వాహకులు పూసపాటి బాలాజీ నిరుపేదలకు జయ జయ సాయి ట్రస్ట్ పేరు మీద ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను ఆయనకు డాక్టరేట్, ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కూచిపూడి, సంగీత కచేరీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ శ్రీ జగదాంబ త్రిశక్తి పీఠాధిపతి బెనారస్ గురుజీ, వారి శిష్య బృందం పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసంతి - కృష్ణల కళా సేవా వైభోగ సదస్సు



**విశ్వంభర, వనస్థలిపురం :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్డిస్టిక్ గవర్నర్ సూరిశెట్టి నరసింహ గుప్తా ఆధ్వర్యంలో వాసంతి కృష్ణల కళా సేవ వైభోగ సదస్సును వనస్థలిపురంలోని కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఫంక్షన్ హాల్ రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి అక్కిరాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన కలకొండ వాసంతి కృష్ణయ్య విద్యను అభ్యసించి గురువుగా నిరుపేద కుటుంబానికి సేవ చేయాలనే దృక్పథంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ చైర్ పర్సన్‌గా ఉంటూ.. ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారన్నారు. ఆయన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత శిఖరాలకురాలకు చేర్చిన ఘనత ఆయనది అని కొనియాడారు. విశ్రాంత ఉపాధ్యాయులైన తమ గురువులను ఈ కార్యక్రమంలో సత్కరించుకోవడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులైన పోలిశెట్టి రమేష్ 2007 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారని గుర్తుచేసుకున్నారు.

## మీ కన్నీళ్లు చూస్తుంటే..

# రాతి గుండె కూడా కరిగిపోతుంది..

### కానీ.. రేవంత్ గుండె ఎందుకు కరుగుతలేదో : హరీశ్ రావు



**విశ్వంభర, హైదరాబాద్ :** మీ బాధ చూస్తుంటే.. నా కళ్లలో నీళ్లు వస్తున్నాయ్.. మీ బాధలు వింటుంటే.. మీ కన్నీళ్లు చూస్తుంటే.. రాతి గుండె కూడా కరిగిపోతుంది.. కానీ, రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో నాకు అర్థం కావాట్లేదు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మూసీ, హైడ్రా బాధితులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ నేతలు.. హైదర్‌షాకోట్‌లో బాధితుల ఇండ్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ధైర్యంగా ఉండండి.. ఆత్మవిశ్వాసం కోల్పోవద్దన్నారు. రేవంత్ ప్రభుత్వం.. మీ ఇండ్లు ముట్టుకోకుండా మేం అండగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. బుల్డోజర్లు వచ్చినా.. జేసీబీలు వచ్చినా.. ముందు మిమ్మల్ని దాటి రావాలి. హైడ్రా పుణ్యామా అని ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మీరు అధైర్య పడొద్దు.. ప్రాణాలు తీసుకొవద్దు.. మీ ఇండ్లకు ఏం కాకుండా మేము అడ్డుపడతామని హరీశ్‌రావు భరోసానిచ్చారు.

కాంగ్రెస్ హస్తం గుర్తు తీసేసి.. బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి..

1994లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే బాధితులందరికీ అనుమతులిచ్చిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి.. మీ తప్పిదాలకు పేదలకు ఎందుకు బలికావాలి..? ఇందిరమ్మ పాలన అంటే... పేదలకు కూడు, గుడ్డ, నీడ ఇచ్చేది. కానీ మీ ఇందిరమ్మ పాలన పేదల బతుకులు కూల్చే ప్రయత్నం చేస్తున్నావ్. తెలంగాణలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోంది. కాంగ్రెస్ హస్తం గుర్తు తీసేసి, బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి అని హరీశ్‌రావు సూచించారు.

**నువ్వు కూల గొట్టే పేదల ఇండ్లు జీవిత కాలం కల..**

దేశాన్ని కాపాడటం కోసం సరిహద్దులో పోరాటం చేసిన సైనికులు.. ఇప్పుడు ఇండ్లు కాపాడుకునేందుకు పోరాటం చేయాల్సి వస్తుంది. రేవంత్‌రెడ్డి.. నీ ప్రభుత్వ జీవిత కాలం ఐదేండ్లు మాత్రమే.. కానీ నువ్వు కూల గొట్టే పేదల ఇండ్లు జీవిత కాలం కళ. ముందు నువ్వు ఇచ్చిన హామీలు నెరవేర్చు.. వృద్ధులకు పింఛన్, రైతులకు రైతుబంధు, మహిళలకు 2500 ఇవ్వు, ఉద్యోగులకు డీఏ ఇవ్వు, దానికి లేని డబ్బులు మూసీ సుందరీకరణకు లక్షా యభై వేల కోట్లు ఎక్కడికెళ్లి వచ్చినయ్..? అని హరీశ్‌రావు నిలదీశారు.

**కేసీఆర్ అండగా ఉంటారు.. మీరంతా ధైర్యంగా ఉండండి..**

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడుతామని హరీశ్‌రావు తెలిపారు. అవసరమైతే ఏరియాకు ఒక ఎమ్మెల్యే ఉండి మీ ఇండ్లు కాపాడుతాం.. మూసీని ఆక్రమించి ఆరు పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కడుతుంటే ఎందుకు కూలగొట్టట్లే. బలిసినోళ్ల దగ్గరుండి కట్టిస్తున్నావ్.. పేదల ఇండ్లకు మాత్రం నోటీసులిస్తావా.. పేదలకు బీఆర్ఎస్ పార్టీ, అధినేత కేసీఆర్ అండగా ఉంటారు.. మీరంతా ధైర్యంగా ఉండండి అని భరోసా ఇచ్చారు.



**జలమండలి కాంఘూర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి, యూనియన్ కార్యవర్గ సభ్యులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌బీ చంద్ర శేఖర్‌తో కలసి జలమండలిలో జరుగు యూనియన్ ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా నేషనల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు డా. జి సంజీవ రెడ్డిని కలిసి, వారి ఆశీస్సులు తీసుకొని, యూనియన్ అభ్యర్ధన మేరకు జలమండలి కాంఘూర్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా నియమించుకోవడం జరిగినది. వారి చేతులమీదుగా ఐఎన్‌టీయూసీ ఆఫిల్యుయేషన్ సర్టిఫికెట్ తీసుకొనడం జరిగినది. జలమండలి కాంఘూర్ యూనియన్ సలహాదారునిగా జి. సత్యజిత్ రెడ్డి, ప్రపంచ లేబర్ ఆర్గనై.జేషన్ సభ్యునిగా నియమించుకోవడం జరిగినది.**

**- విశ్వంభర, హైదరాబాద్**

## ఫోర్త్ సిటీ వరకు మెట్రో

### ఎయిర్‌పోర్టు మెట్రో అలైన్‌మెంట్ మార్పు..

విశ్వంభర, హైదరాబాద్ : మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌కు తుది మెరుగులు దిద్దారు. మొత్తం 116.2 కిలోమీటర్లలో మెట్రో రెండు దశ నిర్మాణం జరగనుంది. రూ. 32,237 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైలు రెండో దశ చేపట్టనున్నారు. రెండో దశలో కొత్త ఫ్యూచర్ సిటీకి మెట్రోను ఏర్పాటు చేయనున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి స్కిల్ వర్సిటీ వరకు 40 కి.మీ. మేర మెట్రో మార్గాన్ని నిర్మించనున్నారు. ఇటీవలే మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు.ఆరాంఘర్ - బెంగళూరు హైవే కొత్త హైకోర్టు మీదుగా ఎయిర్‌పోర్టుకు మెట్రో ఖరారు చేశారు. కారిడార్ 4లో నాగోల్ - శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 36.6 కిలోమీటర్ల మార్గానికి ఆమోదం తెలిపింది. ఈ కారిడార్‌లో 1.6 కిలోమీటర్ల మేర భూగర్భంలో మెట్రో వెళ్లనుంది. రూ. 8 వేల కోట్ల అంచనా వ్యయంతో ఫోర్త్ సిటీకి మెట్రోను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుమతుల కోసం త్వరలోనే మెట్రో రెండో దశ డీపీఆర్‌లు పంపనున్నారు. మొదటి దశలో 3 కారిడార్లలో 69 కి.మీ. మేర మెట్రో నడుస్తుంది. రెండో దశలో మరో 6 కారిడార్లలో 116.2 కి.మీ. మేర మెట్రో ప్రయాణించనుంది. రెండో దశ పూర్తయితే మొత్తం 9 కారిడార్లలో 185 కి.మీ. మెట్రో పరుగులు తీయనుంది.










# హక్కులు కాలరాయడమే మోదీ విధానం

## కనీస వేతనాలు, హక్కులకు కదలనున్న కార్మిక వర్గం.. నేడు హైదరాబాదులో ధర్నా



**బ్రిటిష్ పాలనలో పెట్టుబడిదారి వర్గానికి వ్యతిరేకంగా భారత కార్మిక వర్గం సాగించిన ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టాలను, హక్కులకు బీజేపీ ప్రభుత్వం ముప్పును తలపెట్టింది.కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక వర్గం సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది. వాటిని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను ఉపసంహరించుకోవాలని, సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతనాలు, చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు అమలుచేయాలని కోట్లాదిమంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, స్కీం కార్మికుల కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, రాష్ట్రంలో 75 షెడ్యూల్స్ లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతన జీఓ లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ధర్నానిర్వహించబోతున్నారు.రెండు విప్లవ కార్మిక సంఘాలు అయిన భారత కార్మిక సంఘాల సమాఖ్య , ఐఫ్టీయూ ల పిలుపు మేరకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ తో పాటు ఢిల్లీ,బెంగాల్,మహారాష్ట్ర పంజాబ్,ఉత్తర ప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్,హరియాణా,బిహార్,కర్ణాటక తదితర రాష్ట్రాలలో ఈ ఆందోళనలు జరగబోతున్నాయి.**

భారతదేశంలో 145 కోట్ల మంది జనాభా ఉండగా అందులో 70 కోట్ల మంది కార్మికులుగా సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్నారు.ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రయివేట్ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు దేశవ్యాప్తంగా కనీస వేతనాలు, సౌకర్యాలు, చట్టబద్ధ హక్కులు అమలు జరగడం లేదు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికులకు సంక్షేమ బోర్డులు,చట్టబద్ధ సౌకర్యాలు అమలుకు పాలకులు ఆలోచన చేయడం లేదు.దేశంలో ఉన్న చట్టాలు సంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు ఐదు శాతం కూడా అమలు జరగడం లేదు.కార్మికశ్రమను పెట్టుబడిదారులు విచ్చలవిడిగా దోచుకుంటున్న పరిస్థితి దేశంలో నెలకొంది.ఇలాంటి పరిస్థితుల్లో శ్రామిక వర్గానికి కనీస వేతనాలు,సంక్షేమ సౌకర్యాలు అమలు చేయాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను నెరవేర్చేందుకు కార్మికుల రక్త మాంసాలను జలగల్లా పీల్చివేసేందుకు తోడ్పడే విధానాలను అమలు చేస్తున్నాయి.

**గనుల చట్టానికి సవరణలు తేవాలి**

దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలో 4 లక్షల మంది పర్మినెంటు కార్మికులు ఉండగా మూడు లక్షల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు.సింగరేణి సంస్థలో 39 వేలమంది పర్మినెంటు ఉద్యోగులు, 32,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్న పరిస్థితి నెలకొన్నది. దేశానికి వెలుగునిచ్చే బొగ్గు రంగంలో బొగ్గు గనుల అమ్మకాలు ప్రమాదంగా మారాయి.అంబానీ,అదానీ ఇలా మోదీ ఆప్తులైన కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు బొగ్గు గనుల చట్టానికి సవరణలు చేసింది.దేశంలో తయారైన బొగ్గుకు తనకు మూడువేల రూపాయలు ధర నిర్ణయించిన ప్రభుత్వం అంబానీ అదానీలకు విదేశాల నుండి బొగ్గును దిగుమతి చేస్తూ టన్నుకు 30 వేల ధర చెల్లించి తప్పనిసరిగా విద్యుత్ కంపెనీలు అదానీ బొగ్గును అధికధరకు కొని వినియోగించాలని బలవంతపు ఆదేశాలను మోదీ ప్రభుత్వం ఇచ్చింది. ఇందువలన విద్యుత్ ఛార్జీలు యూనిట్ ధర 22 రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది. కొత్తబావులు తీసేందుకు అనుమతించి, ఉద్యోగాలను కల్పించడం ద్వారా దేశంలో బొగ్గు ఉత్పత్తిని పెంచి, ప్రజలకు తక్కువ ధరకు విద్యుత్తును అందించే అవకాశాన్ని విస్మరించి ప్రైవేటు వ్యక్తులకు బొగ్గుబావులను అప్పగించి విద్యుత్ ఛార్జీల ధరలను పెంచి మోయలేని పరిస్థితికి తీసుకురానుంది. కొత్త బావుల కోసం,బొగ్గు బావుల అమ్మకానికి వ్యతిరేకంగా,ఉద్యోగ భద్రత కోసం, బొగ్గు గనుల అమ్మకాలకు అనుమతించే గనుల చట్టానికి చేసిన సవరణ లు ఉపసంహరించుకోవాలని గని కార్మిక వర్గం ఆందోళన చేస్తున్నది.

**బీడీ కార్మికులకు పాక్షిక ప్రయోజనాలే**

బీడీ రంగంలో దేశవ్యాప్తంగా ఎనిమిది కోట్ల మంది కార్మికులు పనిచేస్తున్నారు.గృహిణిలకు ఉపాధిగా ఉన్న బీడిల తయారులో ఏజెన్సీలో ఆదివాసీలు తునికీ ఆకు సేకరణ మొదలు,పొగాకు పండించే రైతులు, బీడిలను చుట్టే రోలర్స్ ఫ్యాకర్స్ దాకా తెలంగాణ రాష్ట్రంలో 8 లక్షలమంది బీడీ రంగంలో పని చేస్తున్నారు.బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు బీడీ సిగార్ వర్కర్స్ చట్టం-1966, బీడీ కార్మికుల సంక్షేమ నిధి చట్టం-1976లాంటి వచ్చినప్పటికీ కార్మికులకు పాక్షిక ప్రయోజనాలు మాత్రమే చేకూరుతున్నాయి.

**భవన నిర్మాణ కార్మికుల నిధులు మళ్లిస్తారా?**

భవన నిర్మాణ రంగంలో తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల 71వేల మంది భవన నిర్మాణ కార్మికులు రాష్ట్రంలో పనిచేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో అడ్డా కూలీలుగా పనిచేస్తున్న దుస్థితి నెలకొంది. ఇలాంటి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 1996లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయబడినప్పటికీ ఆ సంక్షేమ బోర్డులో నిధులు కొరత లేకున్నా కేవలం 11 రకాలైన సంక్షేమాలనే కార్మికులకు అమలు చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి 2222 కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలకు దారి మళ్లించింది.భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు సంక్షేమాన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకోవడానికి వ్యతిరేకంగా,వివిధ రాష్ట్రాల్లో అమలు జరుగుతున్న మెరుగైన పథకాలను అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

**హమాలీ కార్మికులకు హక్కులేవీ?**

దేశవ్యాప్తంగా విద్యావంతులు యువకులు,ఉద్యోగం ఉపాధిని చూపించని ప్రభుత్వ వైఫల్యం వల్ల హమాలీ కార్మికులుగా రెక్కలమ్ముకొని బతుకుతున్నారు. కోట్లాదిమంది గ్రామీణ పట్టణ ప్రాంతాలలో హమాలీ కార్మికులుగా పనిచేస్తున్నారు . వారికి కనీస వేతనాల చట్టం, సంక్షేమ బోర్డు గాని ఏర్పాటు చేసిన పాపాన పాలకులు పోలేదు. మూటలు మోసి, రెక్కలమీద ఆధారపడి శ్రమ చేస్తున్న కార్మికులకు చట్టబద్ధ హక్కులు,సంక్షేమ సౌకర్యాలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చే స్తున్నారు. అంతేకాకుండా 50 సంవత్సరాలు పైబడిన హమాలీ కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రమాదకర పరిస్థతుల్లో డ్రైవర్లు**

దేశవ్యాప్తంగా ఆటో మోటార్ రంగంలో లారీ డ్రైవర్లుగా,ప్రైవేటు బస్సు డ్రైవర్లుగా, ప్రభుత్వ బస్ డ్రైవర్లుగా, వివిధ రకాలైన వాహనాలపై కోట్లాదిమంది కార్మికులు డ్రైవర్లుగా పనిచేస్తున్నారు .వారు రోజుల తరబడి భార్య పిల్లలకు దూరంగా విధి నిర్వహణలో లైన్ల మీదనే ఉండాల్సి వస్తుంది. క్షణం క్షణం ప్రమాద భరితమైన విధుల్లో ఉండటం వల్లనిద్ర,తిండి, విశ్రాంతి,స్నానం లేక డ్యూటీ చేయాల్సిన పరిస్థితి ఉన్నందున జరిగే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి కార్మికులకు ప్రభుత్వం తగిన రక్షణలు కల్పించి ప్రమాదాలు నివారించేందు కు ప్రాణాలు కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఇందుకై చర్యలు తీసుకొని సౌకర్యాలు వసతులు కల్పిస్తున్న పరిస్థితి లేదు.నేషనల్ హైవేలలో అర్ధరాత్రి 11 గంటల నుండి నాలుగు గంటల వరకు ప్రయాణాలను నిషేధిస్తే ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుంది. ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రమాదాలకు కార్మికులనే దోషులుగా నిర్ధారించి పది లక్షల రూపాయల వరకు జరిమానా విధించాలని, యావజ్జీవ కారాగార శిక్షలు వేయాలని 2018 మోటార్ ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్ కు మోదీ ప్రభుత్వం సవరణలు చేసింది.చట్టాలను కఠినతరం చేయడం ద్వారా ప్రమాదాలను నివారించనుకుని ధోరణి మోటారు వాహనాల కార్మికుల మనుగడకు ప్రమాదకరమైనది.

**స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

గ్రామ గ్రామాన పట్టణాలు పల్లెలను తేడా లేకుండా నిరుద్యోగ యువత ఆటో కార్మికులుగా లక్షరాది మంది బతుకుతున్నారు.వారికి కనీస రక్షణ చర్యలు. సదుపాయాలు,సంక్షేమ బోర్డు కల్పించలేకపోగా మహాలక్ష్మి పథకం వల్ల కార్మికులకు ఉన్న కాస్త ఉపాధి కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. ఇలాంటి సందర్భాల్లో ఆటో డ్రైవర్లకు నెలకు 12వేల రూపాయల ఆర్థిక సహకారం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయక పోవడంవల్ల ఉపాధి కోల్పోతున్నారు.దేశంలో అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఉపాధి హామీ, వైద్య,ఆరోగ్య తదితర 72 రకాలలో స్కీం వర్కర్లు పనిచేస్తున్నారు.మన రాష్ట్రంలో మూడు లక్షల మంది ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చే స్కీం వర్కర్లుగా పని చేస్తున్న పరిస్థితి ఉన్నది. స్కీం వర్కర్లకు కనీస వేతనం,పిఎఫ్,ఈఎస్ఐ,గ్రాట్యూటీ, ప్రసూతి సెలవులు తదితర సౌకర్యాలను అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా వారిని గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు.

**కార్పొరేట్ల ప్రయోజనమే బీజేపీ విధానం**

2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ విధానాలను వేగవంతం చేసింది.1991లో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా పీవీ నరసింహారావు ప్రభుత్వం నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలను ఆరంభం చేసింది. కాంగ్రెసు పార్టీ కార్మిక వ్యతిరేకతను, ప్రజా వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ప్రైవేటీకరణ విధానాలను వేగంగా అమలు చేసేందుకు వెనకడుగు వేసింది. 2014లో బీజేపీ అధికారంలోకి రావడంతో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే పూర్తి స్థాయిలో సామ్రాజ్యవాద,బడా కార్పొరేట్ల ప్రతినిధిగా వారి ప్రయోజనాలను కాపాడేందుకు బీజేపీ విధానా లను రూపొందించింది. ప్రభుత్వ రంగసంస్థలను కారుచౌకగా బడా కార్పొ కార్పొరేట్ సంస్థలకు మోదీ మిత్రులకు అప్పగించేందుకు పూనుకుంది. బ్యాంకులు, రైల్వేలు, బొగ్గు, ఇనుము, ఇన్సూరెన్స్, ఎయిర్లైన్స్, ఎయిర్పోర్ట్ ఒకటేమిటి డిఫెన్స్ తో సహా దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ సంస్థలకు నిస్సిగ్గుగా అమ్మకానికి పెట్టింది. పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలు దేశంలో ఉన్న కార్మిక శ్రమని విచ్చ లవిడిగా దోచుకునేందుకు దేశంలో కార్మిక చట్టాలు ఆటంకంగా ఉన్నాయని మోదీ ప్రభుత్వం భావించింది. 2018 ఏప్రిల్ లో ప్రపంచ బ్యాంకు తన నివేదికలో చేసిన వ్యాఖ్యలు పెట్టుబడిదారుల కోరికలు వెసులు బాటులకు అనుగుణంగా కార్మికులు పనిచేయడానికి ప్రస్తుతం ఉనికిలో ఉన్న కార్మిక చట్టాలు అవరోధంగా ఉన్నాయని కనుక ఈ చట్టాలన్నిటిని రద్దు చేయవల సిందిగా భారత్ తో సహా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రపంచ బ్యాంకు నివేదిక ద్వారా సలహా ఇచ్చింది."ఇందుకోసం దేశంలో ఉన్న 160 రకాల కార్మిక చట్టాలలో అత్యంత ముఖ్యమైన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి మోదీ ప్రభుత్వం 2020లో నాలు గు లేబర్ కోడులను తీసుకువచ్చింది.కార్మిక వర్గం బ్రిటిష్ వలస పాలన నుండి నేటివరకు అనేక సమర శీల పోరాటాల ద్వారా సమ్మెల ద్వారా కనీస వేతనా లు హక్కులను సాధించుకోవడం జరిగింది. ఈ హక్కు లను కాలరాచి వేయడమే మోదీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ఏకైక ఉద్దేశంగా ఉన్నది. 1886లో చికాగోలో 8 గంటల పని దినం కోసం పోరా డి సాధించుకొని మే 1న చారిత్రాత్మక మైన ప్రపంచ కార్మిక దినోత్సవం(మేడే)గా జరుపు కుంటున్నది. అలాంటిది 2020లో తెచ్చిన లేబర్ కోడ్ లలో 8 గంటల పనివిధానాన్ని రద్దుచేసి 12 గంటల పనివి ధానాన్ని తీసుకురావడం జరిగింది. 1936లో వచ్చిన వేతనాల చెల్లింపు చట్టం,1948లో వచ్చిన కనీస వేతనాల చట్టం,1965 లో వచ్చిన బోనస్ చెల్లింపు చట్టం,1976 లో వచ్చిన సమాన పనికి సమాన వేతన చట్టాలను కలిపి మొదటి వేతన కోడ్ గా నిర్ధారించింది.పారిశ్రామిక వివాదాల చట్టం-1947, కార్మిక సంఘాల చట్టం పనులు-1926, పారిశ్రామిక ఉద్యోగిత చట్టం -1946లను కలిపి రెండవ కోడ్ పారిశ్రామిక సంబంధాల కోడ్ ను రూపొందించడం జరిగింది.దీనితోపాటు మూడో లేబర్ కోడ్ గా 1948 ఫ్యాక్టరీల చట్టం,1952 గనుల చట్టం,1986 రాక్ వర్కర్స్ చట్టం, 1996 బిల్డింగ్ అధర్ వర్కర్ చట్టం, 1951 ప్లాంటేషన్ల చట్టం,1970 కాంట్రాక్ట్ లేబర్ రెగ్యులేషన్ అండ్ అభాలిషన్ యాక్టులను కలిపి మూడో కోడ్ వృత్తి సంబంధమైన భద్రత, ఆరోగ్య కోడ్ గా రూపొందించడం జరిగింది. చివరగా సామాజిక భద్రత -సంక్షేమ కోడ్ పేరుతో ఈఎస్ఐ -1948, ఈపీఎఫ్- 1952,ఎంప్లాయిమెంట్ ఎక్సైజ్ చట్టం -1959, గ్రాటిటీ చెల్లింపు చట్టం-1972,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పన్ను చట్టం -1996 అసంఘటితరంగ కార్మికుల సామాజిక భద్రత చట్టం-2008 లను ఇందులో కలిపింది.ఈ చట్టాల ఉద్దేశం కార్మికుల శ్రమను పెట్టుబడిదారులు, బడా కార్పొరేట్ సంస్థలు విచ్చలవిడిగా దోచుకోవడా నికి,కార్మికులను పెట్టుబడిదారులకు కట్టుబానిసలు గా చేసేందుకు ఉద్దేశించబడింది.కార్మికులఅమరత్వం ఫలితంగా వచ్చి 140 ఏండ్లుగా ప్రపంచంలో అమలు జరుగుతున్న 8 గంటల పనిని 12 గంటలకు పెంచ డం, వేతనాలు తగ్గించటం,ఉద్యోగ భద్రత లేకపోవ డం,రక్షణ ఉల్లంఘన,సంక్షేమ సౌకర్యాలు ఏమి అమలుచేయకపోవడంతో పాటు కార్మికుల వేతనా లు,సౌకర్యాలకోసం డిమాండ్ చేసేందుకే అవకాశం లేకుండా సమ్మె హక్కును లేకుండా చేసేలా కార్మిక సంఘాల చట్టాన్ని కఠినతరం చేయడం ఇందులో ముఖ్యమైన అంశం. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గతంలో హామీ ఇచ్చిన మోదీ దానికి వ్యతిరేకంగా సర్వం అమ్మకాలకు పూనుకుంటున్నా డు. దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితుల్లో సంఘటిత రంగం పరిశ్రమల మూసివేత, ఉద్యోగాలు ఊడిపోయి బజారున పడే ప్రమాదం, అసంఘటిత రంగానికి వేతనాలు సౌకర్యాలులేని గడ్డుకాలం దినదిన గండంగా మారే దుర్భర పరిస్థితి రానున్నది.ఈ పరిస్థితుల వల్ల కార్మికవర్గం మనుగడ కోసం పోరాటాన్ని సాగించేందుకు చైతన్యవంతంచేసే దాంట్లో భాగంగా విప్లవ కార్మిక సంఘాలు దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చాయి.

**- జె.సీతారామయ్య,**
**ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు.**
**సెల్: 9490700954**

# దశ దిశ లేని తెలంగాణ గురుకుల పాఠశాలలు






పూర్వం ఆశ్రమ పాఠశాలల్లో గురువుల వద్ద విద్యార్థులు విద్యను అభ్యసించేవారు. గతంలో శంకరన్ గారు దళిత విద్యార్థులను నిరక్షరాస్యత వాతావరణం నుంచి బడి వాతావరణం లోకి రప్పించడానిక సంక్షేమ హాస్టళ్లను ప్రారంభించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో ఉంటూ పాఠశాలకు వెళ్లే విధంగా ఉండేవి. హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు తదనంతరం గురుకులాలుగా రూపాంతరం చెందాయి. గురుకులాలు అనేవి ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ , జనరల్ అని విధంగా కేజీ టు పీజీ కార్యక్రమంలో గత ప్రభుత్వం700 పైగా గురుకులాలను ప్రారంభించింది. కానీ మౌలిక సౌకర్యాలైన మరుగు దొడ్ల నిర్మాణం , ఆట స్థలాలు , సొంత భవనాలు , ఫ్యాన్లు, సీసీ కెమెరాల ఏర్పాటు , కాంపౌండ్ వాల్స్ , ఫర్నిచర్ , టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడంలో విఫలమైంది. ఇప్పటికీ సుమారు 700 పైగా గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. గురుకుల పాఠశాలలంటే క్యాంపస్ లో అన్నిసౌకర్యాలు ఉండి విద్యార్థులు ఉపాధ్యాయులు బయట నుండి రాకుండా క్యాంపస్ ఆవరణలోనే ఉండే విధంగా చూడాలి . కానీ ఇప్పుడు ఉన్న గురుకుల పాఠశాల ఆ విధంగా లేవు. అందుకే ఇన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

**గురుకులాల్లో అభద్రత**

గురుకుల పాఠశాలలో తరచూ జరుగుతున్న పలు సంఘటనలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కలవరపెడుతున్నాయి. పాము కాట్లకు లోనవ్వడం, ఎలుకలు కరవడం, కాంపౌండ్ వాల్సు సరిగా లేక పిల్లలు పారిపోవడం, అన్నంలో పురుగులు రావడం వంటి సంఘటనల గురించి వింటున్నాం. ప్రభుత్వాలు తగిన సౌకర్యాల కల్పనలో ఆశించినంతగా లేవు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని అకారణంగా సస్పెండ్ చేస్తూ వాళ్ల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. ఉపాధ్యాయులను కేవలం టీచింగ్ కే పరిమితం చేయకుండా నాన్ టీచింగ్ పనులైన డిప్యూటీ వార్డెన్, సూపర్ వైజర్ , కేర్ టేకర్, నైట్ స్టే డ్యూటీలు , హాలీడే డ్యూటీలు టైం టేబుల్ మార్చడం మొదలైన వాటితో ఉపాధ్యాయులు శారీరక, మానసిక వత్తిడికి గురవతున్నారు. వారి తల్లిదండ్రులు సైతం మానసిక ఒత్తిడి కి గురికావాల్సి వస్తోంది.

**ఒకే గొడుగు కిందకు అన్ని గురుకులాలు రావాలి**

భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణలో మాత్రమే ఎస్సీ ,ఎస్టీ , బీసీ ,మైనార్టీ ,జనరల్ అనే కులాల పేరుతో గురుకులాలు ఉండడం సమాజంలో విద్యార్థుల మధ్య అంతరాన్ని పెంపొందిస్తోంది. దీన్ని రూపుమాపేందుకు అన్ని విద్యాసంస్థలను ఒకే గోడుకు క్రిందకు తీసుకువచ్చి , సమాజంలోని అన్ని సామాజిక వర్గాలను ఒకే చోటుకు తెచ్చి విద్యను అందించవలసిన తక్షణ అవసరం ఎంతైనా ఉన్నది .దానిలో మార్పులు సంస్కరణలు తప్పక తీసుకురావాలసి ఉంది.

**సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేయాలి**

నేడు విద్య కు మంచి వాతావరణ పరిస్థితులను కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది . కానీ ఉపాధ్యాయులు విద్యార్థులు మానసిక ఒత్తిడితో ఉండడం సమాజానికి అంత శ్రేయస్కరం కాదు . ప్రభుత్వం వాటిని కల్పించడంలో శ్రద్ధను కనపరిచి మంచి సమాజాన్ని నెలకొల్పాలి. పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో మూడో తరగతి నుండి 12వ తరగతి వరక వారి ఇంటి వద్ద ఉండడం వల్ల వాళ్లకు మంచి చెడుల మధ్య తేడాలను చెప్పి తగు క్రమశిక్షణతో మెలిగే విధంగా తీర్చి దిద్దడానికి అవకాశం ఉంటుంది. కుటుంబ బాంధవ్యాలు బలపడతాయి. గురుకులాల వద్దకు తల్లిదండ్రులు వచ్చి తమ పిల్లలను చూ సి వెళ్లే సందర్భం జైలు వాతావరణాన్ని తలపిస్తుంది. వాళ్ళు ఏడవడం, వీళ్ళు ఏడవడం వంటి చాలా బాధాకరమైన సంఘటనలు కనిపిస్తాయి. వీటిని నివారించడానికి సెమి రెసిడెన్షియల్ విధానాన్ని తీసుకొచ్చి పిల్లలు ఇంటి వద్ద నుం చే వచ్చే విధంగా వాళ్లకు తగిన బస్సు సౌకర్యం కల్పించినట్లయితే పిల్లలలో మానసిక ఒత్తిడి నీ, తల్లిదండ్రుల్లో అభద్రతను తొలగించే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా నాణ్యమైన విద్యను , భోజన సదుపాయాలను కల్పించి ,విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం తక్షణమే తగిన నిర్ణయాన్ని తీసుకోవాలి.

**విద్యకు తగిన బడ్జెట్ కేటాయించాలి**

కొఠారి కమిషన్ చెప్పిన విధంగా విద్యకు బడ్జెట్లో 20% బడ్జెట్‌ను కేటాయించాలని చెబుతుంది . ఇప్పుడున్న ప్రభుత్వం తన మేనిఫెస్టోలో 15% శాతం బడ్జెట్ కేటాయించనున్నట్లు చెప్పింది. గత ప్రభుత్వం కన్నా కొద్దిగా పెంచింది. కానీ అది జీతాలకే సరిపోతుంది. మరి విద్యకు బడ్జెట్ పెంచకుండా విద్యలో మార్పులు రావాలంటే ఎలా సాధ్యమవుతుంది? ఎస్సీ ,ఎస్టీ, బీసీలు ,మైనార్టీలు తెలంగాణ జనాభాల 90 శాతం ఉన్న వాళ్లకు బడ్జెట్ కేటాయించడంలో ప్రభుత్వాలు ఎప్పుడూ తగిన శ్రద్ధను చూపటం లేదు. విద్యను రాజకీయంగా కాకుండా సామాజిక కోణంలో ఆలోచించి వెంటనే తగు నిర్ణయం తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ఆలస్యం అయ్యే కొద్దీ ఒక తరం వెనక పడుతుందని పాలకులు గుర్తించాలి. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు విద్యపై ఎంతో ప్రేమను చూపిస్తున్నారు. విద్యాశాఖను తన వద్దనే ఉంచుకున్నారు. తక్షణమే గురుకుల పాఠశాలలను సందర్శిం చి అక్కడి సాధక బాధకాలను తెలుసుకోవలసిందిగా కోరుచున్నాం.

**విద్యా కమిషన్ ఏర్పాటు మంచిదే.**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విద్యపై మక్కువతో విద్యా కమిషన్ ఏర్పాటు చేసింది. దానికి మాజీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని నియమించడం విద్య పట్ల ప్రభుత్వ శ్రద్ధను తెలియజేస్తుంది. ఆకునూరి మురళి గారికి కమిషన్ సమయం రెండు సంవత్సరాలు ఇచ్చారు. వారు తక్షణమే తమ పనిని ప్రారంభించి గురుకుల పాఠశాలల్లో చేయవలసిన సంస్కరణపై ప్రభుత్వానికి, ప్రజలకు తగిన సూచనలు సలహాలను ఇచ్చి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అమలయ్యే విధంగా చూస్తారని ఆశిస్తున్నాం.



**- కొలిపాక వెంకన్న**
**విద్యావేత్త, సెల్: 9441681549.**

# ప్రోస్టేట్ క్యాన్సర్‌పై విజయం: డాక్టర్ శ్రీనివాస్

**విశ్వంభర, మలక్ పేట్:** ప్రతి ఏడుగురు పురుషుల్లో ఒకరికి వచ్చే అవకాశం ఉన్న ప్రోస్టేట్ క్యాన్సర్ విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) దిల్‌సుఖ్‌నగర్ ఫెసిలిటీ సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. సెప్టెంబరు నెలను ప్రోస్టేట్ క్యాన్సర్ అవగాహన మాసంగా గుర్తించి.. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషిచేస్తున్న నేపథ్యంలో ఆదివారం ఏఐఎన్‌యూ దిల్‌సుఖ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో ఒక అవగాహన నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఏఐఎన్‌యూ వైద్యులు, సిబ్బందితో పాటు గతంలో ఇక్కడ ఈ వ్యాధికి చికిత్స చేయించుకున్న పలువురు రోగులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ తర్వాత అత్యంత ఎక్కువగా వచ్చేది ప్రోస్టేట్ క్యాన్సరే. ప్రతి ఏడుగురు పురుషుల్లో ఒకరు దీని బారిన పడుతున్నారు. కానీ, దీనికి ఎలాంటి లక్షణాలూ బయటపడవు. చాపకింద నీరులా వ్యాపిస్తుందన్నారు. దాదాపు నాలుగోదశకు వచ్చేవరకు అసలు ఇది ఉందన్న విషయమే చాలావరకు తెలియదన్నారు. ప్రమాదకరమైన ఈ వ్యాధి గురించి పురుషుల్లో అవగాహన చాలా తక్కువ అన్నారు. 50 ఏళ్లు దాటిన పురుషులందరూ ప్రతి సంవత్సరం ఒకసారి ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటిజెన్ (పీఎస్‌ఏ), డిజిటల్ రెక్టల్ ఎగ్జామినేషన్ (డీఆర్‌ఈ) అనే రెండు సాధారణ పరీక్షలు చేయించుకుంటే ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించవచ్చన్నారు. ముఖ్యంగా కుటుంబంలో ఎవరికైనా ఇంతకు




ముందు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చినా, లేదా మూత్రవిసర్జనకు సంబంధించిన సమస్యలు ఏవైనా వచ్చినా తప్పనిసరిగా ఒక యూరాలజిస్టును సంప్రదించి, ప్రోస్టేట్ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి" అని తెలిపారు. ఈ అవగాహన నడక కార్యక్రమంలో సీనియర్ యూరాలజిస్టు డాక్టర్ సుభాష్‌చంద్రబోస్, మహిళా యూరాలజిస్టు డాక్టర్ దీప్తి, నెఫ్రాలజిస్టు డాక్టర్ వలీ, ఎనస్థీషియన్లు స్నిగ్ధ, రామకృష్ణ, రఘునాథ్, సల్మాన్, పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**విశ్వంభర, ఎల్బీనగర్:** తెలంగాణ ప్రవేట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దిల్సుక్ నగర్ హొటల్ బృందావన్ లో జరిగిన బెస్ట్ టీచర్స్ అవార్డుల కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణి దేవి తో కలిసి పాల్గొన్న టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ప్రవేట్ ఉద్యోగుల సమస్యల తీసుకెళ్ళి వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రవేట్ పాఠశాలలే ఎక్కువగా వున్నాయి అని చాలి చాలని జీతంతో జీవిస్తున్నారు అని ఆయన అన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా ప్రభుత్వంతో మాట్లాడుతాను అని ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో, భోదనలతో విద్యార్థులను తనవైపుకి ఆకర్షించే గొప్ప 'గురు'త్వాకర్షణ శక్తి ఉంటుంది అని అన్నారు. ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు, అజయ్, కార్తిక్, కోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిఘా నీడలో ఏటూరునాగారం

## 33 సీసీ కెమెరాలు ఏర్పాటు



**విశ్వంభ న్యూస్ ప్రతినిధి ఏటూరు నాగారం:** మండల కేంద్రంతొ పాటు మండలంలోని ఆయా గ్రామలు ప్రధాన కూడలిలో పోలీస్ నిఘా వ్యవస్థను పటిష్టం చేయడానికి 36 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. నేరాలు నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలోసీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివ ఉపాధ్యాయ అదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ గారి సూచనలతో మండలంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో మారుమూల గ్రామీణ ప్రాంతాలలో సైతం. సరిహద్దు ప్రాంతాలలో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజారక్షణ ధ్యేయంగా ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరిస్తూ నేరాలను నియంత్రించడం కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉండి పనిచేయడం జరుగుతుంది. గ్రామాలలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని 100 డయల్ చేయాలని తెలిపారు. యువత క్షణకావేశాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటై తమ జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. ప్రతి కదలికలను నిఘ నేత్రం తొ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

## మంత్రి ఉత్తమ్ తండ్రి మృతిపట్ల ఎంపీ వద్దిరాజు సంతాపం



**విశ్వంభర, హైద్రాబాద్:** సాగునీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీ రవిచంద్ర తన అల్లుడు డాక్టర్ జే.ఏన్.వెంకట్, సన్నిహితులు వీ.ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పురుషోత్తమ్ రెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి, పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పునరావాసం కల్పించాకే మూసీ ప్రక్షాళన చేపట్టాలి
### నివాసం ఉంటున్న పేదలందరికీ ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలి




**విశ్వంభర, ఎల్బీనగర్:** పేదలకు పునరా వాసం కల్పించాకే మూసి ప్రక్షాళన చేపట్టాలి అని నివాసం ఉంటున్న పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణం చేసి ఇవ్వాలి అని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఆదివారం సరూర్ నగర్ సర్కిల్ చైతన్యపురి డివిజన్లోని భవాని కాలనీలలో జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేదలకు పునరా వాసం కల్పించిన తర్వాతనే మూసి సుందర కరణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పునరావాసం కల్పించకుండా పేదల ఇళ్లను కూల్చుతామంటే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మూసి ఇరువైపులా 50 మీటర్ల దూరం నుంచి ఉన్న ఇండ్లను కూల్ చేస్తుంటే ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఆ నోటీసులు చూసిన తర్వాత కొంతమంది హార్ట్ ఎటాక్ ఆసుపత్రి పాలై కొందరు ఆత్మకు పాల్పడుతున్నారని తెలిపారు. చిన్న చిన్న గుడిసెలు నిర్మించుకొని 30 సంవత్సరాలు నుండి చాలి చాలని సంపాదనతో జీవితంలో ఏడుస్తున్నారు పేద ప్రజల జోలికి వస్తే సహించలేదని హెచ్చరించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు భరిస్తామని చెప్పి ఇక్కడి నుంచి వాళ్ళు ఎటు వెళ్లారు ఎక్కడ కట్టుకుంటారు అన్నారు. ఈ పర్యటనలో రంగారెడ్డి జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, సరూర్ నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు ఎం వీరయ్య, కట్ట శ్రీనివాస్, ఎం గోపి నాయక్, జి మనోహర్, రంగారెడ్డి జిల్లా రజక సంఘం కార్యదర్శి సి.మల్లేష్, వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ అండగా ఉంటా
## ఎమ్మెల్యే మురళి నాయక్



**విశ్వంభర, మహబూబాబాద్:** పట్టణ కేంద్రంలోని బాబు నాయక్ తండా ఆవరణలో ఉన్నటువంటి రైతుల భూములను అన్యాయంగా ప్రభుత్వం జాప్తు చేస్తుందని తండా వాసుల ఆవేదన చెందుతున్నారు. రైతులతో కలిసి ఆ భూమిని ఎమ్మెల్యే మురళి నాయక్ పర్యవేక్షించారు. వారికీ నాయ్యం జరిగేలాగా చూస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ తో ఫోన్లో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని రైతుల కు వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ భూక్యా మురళి నాయక్ అనం తరం జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ కలిసి ఆ రైతుల భూమి గురించి వివరించారు. వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకో వాలని రైతుల పట్ల పోలీసు వారు ఎవరు గాని రైతులతో గొడవలకు దిగివ ద్దని సూచించారు. అలాగే తక్షణమే బాబు నాయక్ తండ రైతుల భూమి విషయంలో వారికీ న్యా యం జరిగేలా చొరవ చూపాలన్నారు. రైతులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎవ్వరు ఎలాంటి క్షణికావేశాలకు పోకుండా న్యాయపరంగా కొట్లాడాలని అదేవిధంగా సంబంధిత కలెక్టరకి ఎస్పీకి వారి యొక్క సమస్యను వివరించానని మీ అందరికీ న్యాయం జరిగేలా చేకూరుస్తానని భరోసా ఇచ్చారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ




**విశ్వంభర,కుల్కచర్ల:** మండల పరిధిలోని ఇప్పాయపల్లి, రాంపూర్ గ్రామాలలో ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ పాల్గొన్నారు. మారుతి కిరణ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం పొందాలని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు హరికృష్ణ, బిజెపి కార్యవర్గ సభ్యులు మహిపాల్, భాజపా నాయకులు చంద్రలింగం, సంతోష్ గౌడ్, రామచంద్రయ్య, భీమన్న, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రతిరోజు నడవండి.. గుండెను పదిలంగా ఉంచండి





**విశ్వంభర, మహబూబాబాద్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉషోదయ వాకర్స్, ఫైవ్ ఏ ఎం వాకర్స్, మిత్ర వాకర్స్, కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అన్నారు. అందరూ నడవండి ఆరోగ్యంగా ఉండండి వాకింగ్ చేయండి గుం డెను పదిలంగా ఉంచుకోవాలని నినాదాలు చేస్తూ 2K మారథాన్ వాక్ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం నుంచి కొమరం భీమ్ సెంటర్ వరకు ప్రజలను అప్రమత్తం చేస్తూ కార్యక్రమం నిర్వహించారు.

## మీ ఇండ్లపైకి బుల్డోజర్ వెళ్లాలంటే ముందు నన్ను దాటాలి
### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఇక ఇంటిపైకి బుల్డోజర్ వెళ్లాలంటే ముందు నన్ను దాటాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం హైడ్రా కూల్చివేతలలో భాగంగా అధికారులు పలు కాలనీలలో మార్కింగ్లు చేసిన నేపథ్యంలో చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటించారు. అనంతరం కాలనీవాసులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అధికారులు ఎలాంటి మార్కింగులు వేసిన, మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. మీ ఇంటికి నేను భరోసా ఇస్తున్నానని వారికి తెలియజేశారు. బుల్డోజర్లు రావాలంటే నన్ను దాటాలి అని సుధీర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధంగా చేయాల్సింది పోయి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఏది ఏమైనా అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని ప్రజలకు ఎలాంటి నష్టం కలిగినివ్వమని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజిరెడ్డి, లింగాల రాహుల్ గౌడ్, తోట మహేష్ యాదవ్, సొంటి చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు..

## గుండె ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి
### వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య




**విశ్వంభర, హన్మకొండ :** వరల్డ్ హార్ట్ డే సందర్భంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ లో మొదటిసారి గుండెకు సంబందించిన అదునాతన ఇంట్రా విజువల్ అల్ట్రా సౌండ్ పరికరాన్ని ఎంపీ ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మన జీవన శైలిలో వచ్చిన మార్పుల కారణంగా వయసుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఒకప్పుడు 50 నుండి 60ఏళ్ళు పైబడిన వారిలోనే హార్ట్ ఎటాక్ లు వచ్చేవని కాని ఇప్పుడు స్కూల్ విద్యార్థులలో కూడా హార్ట్ ఎటాక్ లు వస్తున్నాయని తెలిపారు. దీనికి కారణం మన ఆహారపు అలవాట్లు, శరీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడికి గురికావడం వంటివి ప్రధాన కారణాలని వివరించారు. ప్రతీ ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండలాని, నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన వెంటనే చేపట్టాలి



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగనన చేపట్టి రిజర్వేషన్లు అమలుచేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని ఖప్రాయిపల్లి గ్రామంలో పోన్నగాని భిక్షపతి, అధ్యక్షతన జరిగిన సీపీఎం గ్రామ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన వెంటనే చేపట్టి స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిసి ఏడు నెలలు కావస్తున్నా నేటికీ ఎన్నికలు నిర్వహించక పోవడం మూలంగా గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడపేరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా నీళ్లు నిలువ ఉండటం మూలంగా ప్రతి ఇంట్లో జ్వర పీడుతులు ఉన్నారని, వారికి సరైన వైద్యం అందించడంలో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఖప్రాయిపల్లి గ్రామ సీపీఎం కార్యదర్శిగా మహ్మద్ ముజ్జుక్‌ని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పొన్నగాని భిక్షపతి, దేవరపల్లి చంద్ర రెడ్డి, మద్దు ఇంద్రారెడ్డి, దేవరపల్లి వెంకట్ రెడ్డి, పంజల వీరమ్మ, పొన్నపు పద్మ, మరుపాక సుగుణమ్మ, నార్కట్ పల్లి కుమార్, పాల్గొన్నారు.

## సభ్యత్వం ఉంటేనే మహిళలకు ప్రభుత్వపథకాలు వర్తిస్తాయా



**విశ్వంభర, భూపాలపల్లి :** ప్రభుత్వ పథకాల ఆశ చూపి, కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో సభ్యత్వ నమోదు చేస్తూ, మహిళల నుండి బలవంతపు వసూళ్లకు పాల్పడుతూ ఉందని, ప్రభుత్వ పథకాలు ఇస్తామని చెప్పి మహిళల నుండి 100 రూపాయలు రుసుముగా తీసుకొని, పార్టీ సభ్యత్వాలు సేకరించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండల సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు నగునూరి రమేష్ గౌడ్ అన్నారు. కాళేశ్వరం గ్రామంలో మహిళల నుండి బలవంతపు డబ్బులు వసూలు చేసి, కాంగ్రెస్ నాయకులు మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా కాంగ్రెస్ నాయకులు ప్రవర్తిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు ప్రోద్భలంతోనే అనిపిస్తుందని అన్నారు. నాయకులు కట్టాల్సిన పార్టీ సభ్యత్వ రుసుమును మహిళల నుండి వసూలు చేస్తూ, ప్రజా సొమ్మును దోపిడీకి గురి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓగేష్ గౌడ్, మేకల సురేష్ ఉన్నారు.

## జగన్ దిష్టిబొమ్మ దగ్ధం



**విశ్వంభర, ఆమనగల్లు,:** కలియుగదైవం, హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క లడ్డు మహాప్రసాదం ను వాడకూడని వస్తువులు వాడి అపచారం చెయ్యడాన్ని నిరసిస్తూ అమనగల్ పట్టణం లో హిందు సంఘాలు నిరసనగా ర్యాలీ తీసి ఆనాటి వైసిపి ముఖ్యమంత్రి జగన్ దిష్టి బొమ్మ దహనం చేశారు. హిందువుల మనోభావాలు కించపరిచే విధంగా వ్యవహారం చేసిన నాటి వైసిపి ప్రభుత్వం టి టి డి ధర్మకర్త , నాటి సీఎం జగన్ తో పాటు ఈ కుట్రలో ఎవరెవరు ఉన్నారో సరైన విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, ఆర్ఎస్ఎస్ నాయకులు అంజయ్య విశ్వనాధం, ఆనంద్, తిరుపతి మాధవాచారి, మనోహర్, నిరంజన్, నర్సింహా ఎర్రవోలు మహేష్ ఏబీవీపీ నాయకుడు లండం మల్లేష్ , భజరంగ్ దళ్, విహెచ్ పి నాయకులు, స్థానిక కౌన్సిలర్లు దుర్గయ్య, నర్సింహా, శేఖర్, లక్ష్మణ్, కృష్ణ, శ్రీకాంత్ సింగ్, శ్రీను ఆనంద్, మహేష్ ధోని హిందూ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండావ్యాయామం చేయాలి



**విశ్వంభర,ఎల్బీనగర్:** ఆరోగ్యాలు బాగుండేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ అన్నారు. చంపాపేట ప్రధాన రహదారిలోని ఓనస్ రోబోటిక్ , ఓనస్ హార్ట్ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 5 కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిఎస్పి సత్తయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో తినే పదార్థాలు వల్ల అనేక రోగాలు వస్తున్నాయని దానికి తోడు గుండెపోటు అధిక మందిలో వస్తుందని ప్రతినిత్యం వ్యాయామం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుటకు నిత్యం ఒక గంట సేపు యోగా వాకింగ్ వ్యాయామం చేయటంతో పాటు ఆరోగ్య పరమైన భోజనం తీసుకోవాలన్నారు. ఓనస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు ఎండి డాక్టర్ బాలరాజ్ నాయుడు మాట్లాడుతూ 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేయించుకొని తగిన సూచనలు పాటించాలన్నారు. ప్రతినిత్యం 30 నిమిషాలు వ్యాయామం చేసుకోవాలని నాన్ వెజ్ చికెన్ మటన్ తినవద్దని పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రతినిత్యం ప్రతి ఒక్కరు గంటసేపు వ్యాయామంతో పాటు ఆహార నియమ నిబంధనలు పాటించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ రామానాయుడు, డాక్టర్ లక్కీ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ రవి కిరణ్ ,సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తా



**విశ్వంభర, హైద్రాబాద్:** జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడ బ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తెలిపారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజు కమ్యూనిటీ హాల్లో జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల విలువలు నానాటికి పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు స్వీయ నియంత్రణతో విధి నిర్వహణలో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజులో జర్నలిజానికి మరింత గడ్డుకాలం రానందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందని స్పష్టం చేశారు. అర్హులందరినీ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నుంచి ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరీం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, తిరుపతి, నరసింహారావు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ప్రమాణ స్వీకార మహోత్సవం

**విశ్వంభర, జగిత్యాల:** జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా మైలారపు లింబాద్రి ప్రమాణ స్వీకారం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, వేములవాడ రాజరాజేశ్వర సత్రం అధ్యక్షులు బుస శ్రీనివాస్, జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఊటూరి నవీన్ , కూరగాయల సంతోష్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా మైలారపు లింబాద్రి కార్యదర్శిగా బుడికే శ్రీకాంత్ కోశాధికారిగా పల్లెర్ల రాజయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలుగా దువ్వ లావణ్య, యువజన సంఘం అధ్యక్షులుగా కాసం రాజశేఖర్, సేవాదళ్ అధ్యక్షుడుగా భూసం సతీష్ ప్రమాణ స్వీకారం చేశారు.

## మృతుల కుటుంబాలకు రూ.30 వేల ఆర్థిక సహాయం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సిలివేరు జంగమ్మ, కావలి చెన్నమ్మ, కర్రే శివమ్మ, మాస్ట సాయిలు, పోతుగంటి భీమయ్య, గొర్ల కిష్టయ్య లు వివిధ కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కర్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ మృతి చెందిన గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ట్రస్టు ద్వారా ఒక్క కుటుంబానికి 5 వేల రూపాయలు చొప్పున ఆరు కుటుంబాలకు 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపిటీసీలు ప్రియా రమేష్, సాయిలు, మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్, కృష్ణయ్య మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, గ్రామ రైతు సమితి సభ్యులు మంగళపల్లి నరసింహ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ అలీ, పంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించిన బీజేపీ నాయకులు



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** ప్రధానమంత్రి ఆదివారం రోజు నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని సేవా మహాయజ్ఞ జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి స్వస్థలం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో గల వారి నివాసంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ వీక్షించారు. ఈమండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా బిజెపి పార్టీ కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,బొట్టు కృష్ణ, బొబ్బలి ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, బండారి సత్యనారాయణ ,నాగం సత్తిరెడ్డి, మేడి సాగర్, ఏనుగు జితేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గణేష్ రెడ్డి, బూడిద నరసింహ, కోలా అనిల్, తిరుమల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాండవుల గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లాలో ఉన్న పాండవుల గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పాండవుల గుట్టను సందర్శించి ట్రెక్కింగ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతపు సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని పర్యాటకులను ఆకర్షించేలాగా ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పన, పర్యాటకుల సౌకర్యార్థం రోడ్లు, పార్కింగ్ స్థలాలు, రిసార్ట్స్ తదితర సౌకర్యాలు కల్పనతో పాటు పర్యాటకులు రాత్రి బసచేసేందుకు కాటేజిలు తదితర సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాండవుల గుట్ట అద్భుతమైన పర్యాటక ప్రాంతమని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయుటకు చక్కటి అవకాశం ఉందని అన్నారు. ఇందులో గైడ్ సేవలు, ట్రెక్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా జత చేసే అంశాలపై ప్రణాళికలు తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ మంగిలాల్, డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సూదగానీ ఫౌండేషన్ దాతృత్వం



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామంలో ముత్యాల కుమార్ ఇటీవల మృతి చెందాడు. ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 5000/-ల రూపాయలను స్థానిక బిఆర్ఎస్ నాయకులు అందించారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య గౌడ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే అయిలయ్య , సినీయర్ నాయకులు కప్పే వెంకన్న , నియోజకవర్గ యూత్ కార్యదర్శి బండి నరేష్, గురుకు యాదగిరి, నాయకులు దుంప సతీష్, టి సత్తయ్య , బీమగాని వెంకటేష్ , సాయి కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## లెనిన్ నగర్‌లో పర్యటించిన సిపిఐ నేతలు



**విశ్వంభర.మహేశ్వరం :** బాలాపూర్ మండలం లెనిన్ నగర్ బస్తీలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఎర్రజెండాలు చేతపట్టి ర్యాలీగా లెనిన్ నగర్ ప్రాంతం బస్తి మొత్తం పర్యటించారు. లెనిన్ నగర్ కాలనీలో ఉన్న సమస్యలను ప్రజల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కావాలని ఎర్రజెండా భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితంగా లెనిన్ నగర్ బస్తి ఏర్పడిందని నాటి నుండి నేటి వరకు బస్తీ సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని నేడు హైడ్రా రాకతో బస్తీ ప్రజలు భయభ్రాంతులకుగురవుతున్నారని హైడ్రా తన పరిధిని పున సమీక్ష చేసుకొని ముందుకు సాగాలని బస్తీ వాసుల జోలికి వస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ట్రాక్టర్ బ్యాటరీలు చోరీ



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ట్రాక్టర్ బ్యాటరీలు చోరీకి గురైన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. రాయిగిరీ-మోత్కుర్ మెయిన్ రోడ్డుపై తిమ్మాపురం ఎక్స్ రోడ్డు వద్ద జరిగింది. బాధితుడు యెలగందుల మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం రాత్రి ఇంటి ముందు పార్కింగ్ చేసి రాత్రి పడుకొని ఆదివారం ఉదయం పని నిమిత్తం ట్రాక్టర్ లు తీసే ప్రయత్నంలో ట్రాక్టర్ లు స్టార్ట్ కాకపోవడంతో బ్యాటరీని చూసే సరికి బ్యాటరీ అపహరణకు గురైనట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. బాధితుడు తెలిపిన ప్రకారం బ్యాటరీల ఖరీద్ సుమారు 18000 రూ,,లు ఉంటుందని తెలిపారు. అదే రాత్రి ఏనుగు ఇంద్రారెడ్డి కాలనీలోని ఏనుగు ప్రభాకర్ రెడ్డి ట్రాక్టర్ బ్యాటరీ కూడా చోరీ జరిగింది అని సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రి

## రేబీస్ ఫ్రీగా రూపొందించుకుందాం

### మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వీపీ గౌతమ్

**విశ్వంభర, బషీర్‌బాగ్:** రేబీస్ ఫ్రీ తెలంగాణగా రూపొందించడానికి కుక్కలకు విధిగా యాంటీ రేబిస్ టీకా వేయించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. వరల్డ్ రేబీస్ ప్రివెన్షన్ డే సందర్భంగా బ్లూ 'క్రాస్ ఆఫ్ హైదరాబాద్, మిషన్ రేబీస్, డబ్ల్యూ వి ఎస్, జీహెచ్ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో ఖైరతాబాద్ జోన్ కె.బి ఆర్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వివిధ వ్యాధులకు మనుషులు టీకా తీసుకోవడం ఎంత ముఖ్యమో జంతువులకు కూడా అంతే ముఖ్యమన్నారు. ముఖ్యంగా కుక్కల్లో రేబీస్ ఉంటే అది కరిచినప్పుడు మనుషులకు వస్తుందని అన్నారు. అందువల్ల కుక్కలన్నింటికి తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకా వేయించాలన్నారు. అప్పుడే మనం సురక్షితంగా ఉంటామన్నారు.కుక్కలను చంపవద్దన్నారు. జనాభాను ఏవిధంగా నియంత్రించుకున్నామో, అదేవిధంగా అనిమల్ బర్త్ కంట్రోల్ చేయడం ముఖ్యమన్నారు. పెంపుడు కుక్కలకు ఆయా యజమానులు తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకా వేయించాలని సూచించారు. జీహెచ్ఎంసీతో పాటుగా అన్ని మున్సిపాలిటీల్లో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంట్రర్లున్నాయని అన్నారు. అన్ని జిల్లాల్లో ఏబీసీ సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 142 మున్సిపాలిటీలలో సుమారు 2.5 లక్షల కుక్కలు ఉండగా, ఇప్పటివరకు 32 వేల కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం జరిగిందని తెలిపారు. మిగతా కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. వీధి కుక్కల జనన నియంత్రణకు, రేబీస్ నివారణకు తెలంగాణ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

## ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సామిడి గోపాల్ రెడ్డి



**విశ్వంభర. మహేశ్వరం :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 29వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ 10సంవత్సరం క్రితం ఇందిరమ్మ పేరుతో కట్టిచ్చిన ఇళ్లను టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చారు. డబల్ బెడ్ రూమ్ ల పేరుతో 80 ఇండ్లు ఇచ్చారు కానీ మంచినీరు ఇవ్వడం మరిచారు. ఇప్పటి వరకు మంచినీటి సదుపాయం లేక ప్రజలు విలవిలాలాడుతున్నారు. ఈ విషయం స్థానిక నాయకులు సామిడి గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సామిడి గోపాల్ రెడ్డి అక్కడికి చేరుకొని సమస్య ను పర్యవేక్షించారు. సమస్య చాలా తీవ్రంగా ఉందని తెలుసుకొని ఈవిషయాన్నీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచన్న గారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతానని సామిడి గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంటెస్టెడ్ కార్పొరేటర్స్, ధరవత్ స్వామి నాయక్, నక్క బాల కృష్ణ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, జాతవత్ సోనా, రామావత్ రవి శంకర్, హతిరం, దేవదాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడం దుర్మార్గం




**విశ్వంభర, మహేశ్వరం:** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మీర్పేట్ ఎక్స్ రోడ్‌లో తిరుపతి లడ్డు అపవిత్రుతపై వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ యొక్క నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై తన మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలపడం చాలా అపవిత్రమని, హిందువుల ప్రత్యక్ష దైవంగా కొలుస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని కల్తీ చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి వాస్తవాలు హిందూ సమాజానికి తెలియజేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని శ్రీరాములు డిమాండ్ చేశారు. అలాగే హిందూ ధర్మ రక్షణ మనందరి బాధ్యత అని మన సాంప్రదాయాలు, మన ధర్మాన్ని గురించి చిన్నప్పటి నుండే తల్లిదండ్రులు తమ పిల్లలకు బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ స్థానిక కార్పొరేటర్ గౌరీ శంకర్. కంటెస్టెడ్ కార్పొరేటర్ వెంకట్ రెడ్డి ధ్యాసాని తిరుపతిరెడ్డి. రవీందర్ రెడ్డి, నర్సింహారెడ్డి. అడ్వకేట్ అశోక్. వినోద్. హిందూ సంఘాల నాయకులు, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా మహా యజ్ఞం కార్యక్ర మంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవాసప్తా కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పేదలకు ఇది పెద్ద గొప్ప వరం సామాన్యుడు నేడు పెద్ద ఆసుపత్రికి వెళ్ళలేరని పేదలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. దాదాపు 300 మంది పైచిలుకు ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఇట్టి మెగా వైద్య శిబిరానికి లక్ష రూపాయలు విలువగల మందులు బాలాజీ మెడికల్ స్టోర్ సోమాజిగూడ వారు వారి తండ్రి స్మారకార్థం పి.లక్ష్మయ్య పేరు మీద అందించారు. సేవా మహా యజ్ఞ జిల్లా కన్వీనర్ ప్రోగ్రాం నిర్వాహకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, లైన్స్ క్లబ్ వారు రూపా రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బిజెపి జిల్లా కోశాధికారి నాయకులు గుజ్జ సోమనర్సయ్య గుప్తా, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, బొట్టు కృష్ణ ,బొబ్బలి ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, బండారు సత్యనారాయణ, నాగం సత్తిరెడ్డి, లోడి వెంకటయ్య, మేడి సాగర్, పరకాల రాంబాబు, బబ్బూరి శివలింగం గౌడ్, లోడి మహేష్ ,బూడిద నరసింహ, ఆకుల రవీందర్ ,కోల అనిల్, ఏనుగు జితేందర్ రెడ్డి, లోడి స్వామి, పాల్గొన్నారు.

## ఫెర్రీ పాయింట్ల తనిఖీ



**విశ్వంభర, భూపాలపల్లి :** కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా భూపాలపల్లి జిల్లా పలిమెల మండల%శీ%లోని ముకునూర్ గుత్తికోయ గూడెంను కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సిఐ రాంచందర్ రావు, పలిమెల ఎస్సై తమాషా రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని, కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని, అలాగే మీ గూడెం నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం మాకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాలు జరుగుతున్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి పోలీస్ వారికి సహకరించాలి అని, కొత్తవారు ఎవరు గూడెం లోకి వచ్చిన పోలీసులకి సమాచారం అందించాలని సూచించారు. గూడెంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అని, వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## పేదల కడుపు కొట్టిన రియల్టర్లు పై క్రిమినల్ కేసులు పెట్టాలి

**విశ్వంభర, భూపాలపల్లి :** మహాదేవపూర్, కాళేశ్వరంలలో చెరువులు, కుంటలు లలో పాట్లు అమ్మి పేదల కడుపు కొట్టిన రియల్టర్లు మీద, క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర వెంకటరమణ అన్నారు. చెరువులు, కుంటలు, కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను వెంటనే అధికారులు స్పందించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలను కూల్చి వేయాలని సిఎంఓ, మంత్రి శ్రీధర్ బాబు, హైడ్రా కమిషనర్, జిల్లా కలెక్టర్ భూపాల పల్లి లకు ఆన్లైన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## సిరాజ్ మాస్టర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం



**విశ్వంభర, బషీర్ బాగ్:** నృత్య రంగంలో గత 22 సంవత్సరాలుగా నృత్య కళాకారునిగా మాస్టర్‌గా ఎంతో మంది చిన్నారులకు నృత్యంలో ప్రావీణ్యం కల్పిస్తు మారుమూల ప్రాంతాల చిన్నారుల కళను వెలికి తీసి వారికీ వేదిక కల్పించి భారతీయ సంస్కృతిని, భారతీయ కళలను కాపాడడానికి విశేషా కృషి చేస్తున్న డా. షేక్ సిరాజుద్దీన్ ( సిరాజ్ మాస్టర్ ) డైరెక్టర్ డాన్స్ మాస్టర్ ఆర్గనైజర్ సోషల్ ఆక్టివిస్ట్ కి హానరీ డాక్టరేట్ అవార్డు కౌన్సిల్ న్యూ ఢిల్లీ వారి నుండి గౌరవ డాక్టరేట్ ను అర్జున అవార్డు గ్రహీత నేహా రాతి, కవిత బజాజ్ సీఈఓ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్, రాష్ట్రీయ్ పద్మ భూషణ్ సమ్మాన్ జాతీయ అవార్డు ను సిరాజ్ మాస్టర్ అందుకున్నారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా సిరాజ్ మాస్టర్ ను ఈ సందర్భంగా నియమించారు. సాధారణ మెకానిక్ కుటుంబం నుండి వచ్చిన తనకు ఈ జాతీయ అవార్డ్ తో తనపై మరింత బాధ్యత పెరిగిందని తన అభివృద్ధిలో భాగమైన తల్లి తండ్రులకు, గురువు లకు ధన్యవాదములు తెలిపారు.

# జిల్లాకు ఒక వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తాం

- వృధుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- తల్లిదండ్రుల పోషణ చట్టాలపై అవగహన అవసరం
- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో మంత్రి సీతక్క



**విశ్వంభర, హైదరాబాద్:** కష్టపడి పిల్లలనన చదివించి, ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తర్వాత నా అన్న వారు లేక అష్టకష్టాలు పడుతున్న వృద్దుల కోసం రాష్ట్రంలో జిల్లాకో ఆశ్రమాన్ని నిర్మించనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. డి. అనుసూయ సీతక్క ప్రకటించారు. అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం 2024 ను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి అవగాహన ర్యాలీ నెక్లెస్ రోడ్ జల విహార్ పార్క్ వద్ద వికలాంగులు, వయో వృద్దులు, ట్రాన్స్ జెండర్, సాధికారిత శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అథిధిగా విచ్చేసిన సీతక్క మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులు, వృద్ధుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని వివరించారు. వృద్ధులు , తల్లిదండ్రులు, వయోవృద్ధుల గౌరవంగా ఉండాలని, వారిని చిన్న చూపు చూడకూడదని యువతకు హితవు పలికారు. వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. తల్లిదండ్రులు మనకు బాల్యంలో పంచిన ప్రేమను పిల్లలు వారికి వృద్దాప్యంలో అందించాలని, అట్టి వారి జన్మ సార్ధకమవుతుందని మంత్రి వ్యాఖ్యానించారు. వృద్దులను సంరక్షించుకునే బాధ్యత పమనై ఉందని మంత్రి గుర్తు చేశారు. 1990 సంవత్సరంలో ఐక్య రాజ్య సమితి ప్రకటించిన విధంగా ప్రతి సంవత్సరం అక్టోబర్1 అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం జరుపుకుని, వారికి ప్రమాభిమానాలను పంచి, వారి ళ్లలో అనందాన్ని చూడాలని మంత్రి సూచించారు. తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం-2007 పూర్తి స్థాయిలో అమలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వృద్దుల పట్ల నిర్లక్ష్యంగా, అన్యాయంగా, వారిని వేధింపులకు గురి చేస్తే, శిక్ష తప్పదని సూచించారు. వయో వృద్ధులు పిల్లలకు ఎప్పటికీ భారం, బరువు కావద్దని, అలు ఇలాంటి ఆలోచనలే పిల్లలకు రావద్దని ఆమె ఆకాంక్షించారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, మన సాంప్రదాయాలను పిల్లలకు వివరించి, వారు తల్లిదండ్రులను చూసుకునేలా అవగాహన పెంచాలన్నారు. వయోవృద్ధుల పరిరక్షణ చట్టాన్ని మరింత బలోపేతం చేసి, పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. సమాజంలో వృద్దుల పట్ల సురక్షితమైన వాతావరణాన్ని అందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, దివ్యాంగుల, వయవృద్ధుల, మహిళ సంక్షేమ శాఖ సంచాలకులు బి.శైలజ,సహసంచాలకులు రాజేందర్, ఎన్జీఓ సంఘాలు, అనుబంధ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్లు లేకుండా చేయడమే

# రేవంత్ రెడ్డి లక్ష్యం హరీశ్ రావు



**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేసే పనులకు హస్తం గుర్తు తీసేసి బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి కట్టుకున్న ఇల్లు కుంటలో ఉందని, ఆయన తమ్ముడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉందని.. ముందు మీ ఇండ్లు కూల్చుకొని తర్వాత పేద ప్రజల దగ్గరికి రావాలన్నారు. మీకో న్యాయం పేద ప్రజలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. బాధితుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహిస్తున్నదని విమర్శించారు. ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ సర్కార్ దృష్టి సారించాలని హితవు పలికారు. తెలంగాణలో ఈ బుల్డోజర్ రాజకీయాలేంటని ప్రశ్నించారు. హైదరాబాద్ హైదర్‌షాకోట్‌లో మూసీ, హైడ్రా బాధితుల ఇండ్లను ఎమ్మెల్యేలు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. పేదలకు ఇండ్లు లేకుండా చేయడటమే రేవంత్ లక్ష్యంగా ఉందన్నారు. అవసరమైతే బుల్డోజర్లకు అడ్డంగా ఉంటామని చెప్పారు. ధైర్యంగా ఉండాలని, ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని బాధితులకు ధైర్యం నూరిపోశారు. ఈ ప్రభుత్వం మీ ఇల్లు ముట్టుకోకుండా తామే ఒక రక్షణ కవచం లాగా నిలబడతామన్నారు. బుల్డోజర్ వచ్చినా, జేసీబీ వచ్చినా ముందు మమల్ని ఎత్తాలి తప్ప.. మీ ఇళ్లను ఎత్తనిచే ప్రశ్నే లేదన్నారు.మూసీని ఆక్రమించి భవనాలు కట్టినవారిని అడ్డుకోవట్లేదన్నారు. పెద్దల జోలికి పోవడం లేదు కానీ పేదల ఇండ్లు మాత్రం కూలగొడుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. పథకాలకు పైసలు లేవుకానీ పేదల ఇండ్లు కూలగొడుతారా అని విమర్శించారు. రేవంత్ రెడ్డి హిట్లర్‌లా వ్యవహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ అందరికి ప్రజాభవన్. బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందన్నారు. అర్ధరాత్రి వచ్చినా అండగా ఉంటామన్నారు. రేవంత్ రెడ్డి మౌనం వీడి.. స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి మూసీపై ప్రతిపాదిన ప్రాజెక్టును విరమించుకోవాలన్నారు. గాంధీ దవాఖానలో సరైన వైద్యం అందట్లేదు. మూసీ పరీవాహకంలో నిర్మాణాలకు గతంలో ఉన్న కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చాయి. చర్యలు తీసుకోవాలనుకుంటే ఆయా ప్రభుత్వాలపై తీసుకోవాలన్నారు.


## కరెంట్ షాక్‌తో యువకుడి మృతి

**విశ్వంభర, జహీరాబాద్ :** సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్‌తో ఓ యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే..జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్ తండాలో కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందినట్టు జహీరాబాద్ రూరల్ ఎస్ఐ సీహెచ్ ప్రసాద్‌రావు తెలిపారు. విశాల్ పవార్(28) అనే వ్యక్తి పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో స్టార్టర్ వద్దకు వెళ్లే క్రమంలో నేలపై తెగిపడిన కరెంట్ వైరుకు అయన కాలు తగలడంతో కింద పడి స్పృహ తప్పిపోయాడు.వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ దవఖానాకు తరలించారు. అక్కడ దవఖానాలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య పూర్ణపవార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

## కారు, బైక్ ఢీ నలుగురికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**విశ్వంభర, పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, బైక్ ఢీ కొన్న సంఘటనలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వద్ద కారు, బైక్ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.సమాచారం అందుకున్న పోలసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. కాగా, అందులో ఒకరు బంజరుపల్లి గ్రామానికి చెందిన అజ్మీర స్వామిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్నికల సభలో ప్రసంగిస్తూ సొమ్మసిల్లిన ఖర్గే..



**శ్రీనగర్:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు కళ్లు తిరుగడంతో పడిపోబోయారు. ఖర్గే పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ నేతలు వెంటనే ఆయనను పట్టుకున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. జమ్ముకశ్మీర్‌లోని కతువాలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్నారు. ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై మండిపడ్డారు. 'ఈ వ్యక్తులు (కేంద్ర ప్రభుత్వం) ఎన్నడూ ఎన్నికలు నిర్వహించాలని కోరుకోలేదు. సుప్రీంకోర్టు ఆదేశం తర్వాతే ఎన్నికలకు సిద్ధమయ్యారు. వారికి ఎన్నికలు అవసరం లేదు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా రిమోట్ కంట్రోల్‌తో ప్రభుత్వాన్ని నిర్వహించాలనుకున్నారు' అని విమర్శించారు. ప్రధాని మోదీ పదేళ్లలో భారతీయ యువతకు ఏమీ ఇవ్వలేదని ఆరోపించారు. 'పదేళ్లలో మీ శ్రేయస్సును తిరిగి తీసుకురాలేని వ్యక్తిని మీరు నమ్ముతారా? బీజేపీ నేత మీ ముందుకు వస్తే మీ శ్రేయస్సు గురించి అడగండి' అని అన్నారు.కాగా, మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ అస్వస్థతకు గురయ్యారు. బీపీ పడిపోవడంతో ఆయనకు కళ్లు తిరిగాయి. వేదికపై ఉన్న కాంగ్రెస్ నేతలు దీనిని గమనించారు. వెంటనే ఆయన వద్దకు చేరుకుని పట్టుకున్నారు. అయినప్పటికీ ఖర్గే తన ప్రసంగాన్ని కొనసాగించారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించడానికి తాము పోరాడుతామని అన్నారు. 'నాకు 83 ఏళ్లు. నేను అంత త్వరగా చనిపోను, ప్రధాని మోడీని అధికారం నుంచి తొలగించే వరకు నేను బతికే ఉంటాను' అని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఖర్గేను ఆయన సీటు వద్దకు తీసుకెళ్లారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## తిరుమలలో భారీ కొండ చిలువ కలకలం



**విశ్వంభర, తిరుమల:** తిరుమలలో 14 అడుగుల కొండ చిలువ భక్తులను భయాందోళనకు గురి చేసింది. సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి ఎస్వీ మూజియం వద్ద ఉన్న శృంగేరి శంకర మఠంలోకి భారీ కొండ చిలువ ప్రవేశించింది. మఠం నిర్వాహకులు తితిదే ఉద్యోగి భాస్కర నాయుడికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న భాస్కర నాయుడు చాకచక్యంగా కొండ చిలువను పట్టుకున్నారు. అనంతరం దాన్ని అవ్వాచ్చారి కోనలో వదిలిపెట్టారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ సీఎండీగా అజిత్ కుమార్ సక్సేనా



**విశ్వంభర, విశాఖ పట్నం:** విశాఖ స్టీల్‌ంట్ సీఎండీగా అజిత్ కుమార్ సక్సేనా నియమితులయ్యారు. మొయిల్ సీఎండీగా ఉన్న అజిత్ కుమార్ను స్టీల్ ప్లాంట్ సీఎండీగా నియమిస్తూ కేంద్ర ఉక్కుశాఖ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.

# సాహిత్యం సమాజాన్ని సంస్కరిస్తుంది

## పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్



విశ్వంభర, కరీంనగర్ : సాహిత్యం సమాజాన్ని సంస్కరిస్తుందని, కళలు మానవాళిని సర్వోన్నత మార్గంలో నడిపిస్తాయని పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్, రజనిశ్రీ సాహిత్య పురస్కార ప్రదాత జి.వి.శ్యాంప్రసాద్ లాల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఫిలింభవన్ లో జాతీయ సాహిత్య పరిషత్, కరీంనగర్ జిల్లా శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి రజనీశ్రీ నవలా పురస్కార ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సాహితీవేత్తలను, కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో సాహిత్య కళ, విద్య, క్రీడా రంగాల్లో సమాజాన్ని విశేషంగా ప్రభావితం చేసిన తమ తండ్రిగారైన గాజుల రజనిశ్రీ పేరు మీద ఏటా సాహిత్య పురస్కారం అందజేస్తున్నట్టు వివరించారు. భారతదేశంలో తెలుగు వాళ్ళు నివసించే అన్ని ప్రాంతాల్లోనూ తమ తండ్రి కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేశారని, ఆ చైతన్య స్ఫూర్తి శాశ్వతంగా నిలిపే ఉద్దేశంతోనే ఈ పురస్కారం అందిస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఈరోజు పురస్కారం పొందిన సారంగి నవలను చదువుతుంటే విశ్వనాథ గుర్తుకొస్తారని, అద్భుతమైన కవిత్వ శైలి, భావుకతతో ఈ రచన కొనసాగిందన్నారు. వ్యక్తిగత స్వార్థం కన్నా దేశం ముఖ్యమైనే సందేశం ఈ నవలలో పొందుపర్చారన్నారు. ఈ కార్యక్రమంలో 2024 సంవత్సరానికి నవలా విభాగంలో చుండూరు సీత రచించిన సారంగి నవలకు రజనిశ్రీ పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సారంగి నవల రచయిత్రి చండూరు సీతను రూ. 10,116/- నగదు బహుమతి, మెమొంటో, శాలువాతో సత్కరించారు. పురస్కార గ్రహీత చండూరు సీత మాట్లాడుతూ నిరంతరం సాహితీ చైతన్యంతో వెల్లివిరిసే కరీంనగర్ గడ్డపై తాను రచించిన నవలకు పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. సాహిత్యాన్ని పోషించే అధికారులు ఈ రోజుల్లో ఉండడం చాలా అరుదైన విషయమని , అందుకు భిన్నంగా పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్ సాహితీ కార్యక్రమాలకు హాజరవ్వడమే కాకుండా, కవులను, కళాకారులను, రచయితలను ప్రోత్సహిస్తూ సాహితీ పోషణ చేయడం గర్వకారణమైన విషయమని కొనియాడారు. జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు గాజుల రవీందర్ సభాధ్యక్షత వహించి, సారంగి నవలను పరిచయం చేశారు. ప్రధాన కార్యదర్శి నంది శ్రీనివాస్ సమన్వయం చేసిన ఈ కార్యక్రమంలో రజనిశ్రీ సతీమణి గాజుల సత్యవతి, డా.గండ్ర లక్ష్మణరావు, డా.మచ్చ హరిదాసు, దాస్యం సేనాధిపతి, డా.పొన్నం రవిచంద్ర, అన్నవరం దేవేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు స్తంభంకాడి గంగాధర్, ముత్తినేని శ్రీనివాస్, గంగుల శ్రీకర్, అనంతోజు

## కొమురవెల్లి మల్లన్న ఆలయంలో భక్తుల సందడి



**విశ్వంభర, చేర్యాల :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. స్వామి వారి ఉత్సవాలు ముగిసినప్పటికి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 5వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

**సోమవారం మల్లన్న హుండీ లెక్కింపు..**స్వామి వారి హుండీలను విప్పి సోమవారం లెక్కింపు జరుపనున్నట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వామి వారి ఆలయంలోని 22 నగదు హుండీలతో పాటు భక్తులు మొక్కుల రూపంలో చెల్లించుకున్న బియ్యం హుండీలను తెరిచి తూకం వేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు భక్తులు స్వామి వారికి సమర్పించిన మిశ్రమ వెండి, బంగారు కానుకలను తూకం వేసి బ్యాంకులో జమ చేయనున్నట్లు వివరించారు. స్వామి వారి హుండీ లెక్కింపులను మరింత పటిష్ట భద్రత మద్య నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరాలు పరిశీలించామని అన్ని సక్రమంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పురుషోత్తం రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన హరీశ్‌రావు




**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి పార్థివ దేహానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు నివాళులర్పించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పరామర్శించారు.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పురుషోత్తం రెడ్డి ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. పురుషోత్తం రెడ్డి మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం ప్రకటించారు. పురుషోత్తం రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.హైదరాబాద్ లోని మహాప్రస్థానం శ్మశాన వాటికలో ఈ రోజు పురుషోత్తం రెడ్డి అంత్యక్రియలను నిర్వహించనున్నారు. విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నేతలు పురుషోత్తం రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వస్థలం ప్రస్తుత సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తాటిపాముల. పురుషోత్తంరెడ్డి మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. పురుషోత్తంరెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించేందుకు పలువురు గ్రామస్తులు హైదరాబాద్‌కు తరలివస్తున్నారు.

## బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు



**విశ్వంభర, హైదరాబాద్:** ప్రజలను బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే దానంనాగేందర్ ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి హరీశ్రావు అవగాహన ఉన్న వ్యక్తిఅని.. ప్రజలను ఆయన తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. ప్రభుత్వానికి ఎప్పుడు ఏం చేయాలోతెలుసని వ్యాఖ్యానించారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని తాను కూడా సీఎం రేవంత్రెడ్డి దృష్టికితీసుకు వెళతానని హామీ ఇచ్చారు.

## మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కు మాతృవియోగం



**విశ్వంభర, కాప్రా:** గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి బొంతు కమలమ్మ (68) కన్నుమూశారు. అయిదు రోజుల క్రితం అనారోగ్యంతో నిమ్స్ చేరిన మాతృమూర్తి అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మధ్నాహ్నం 3.30 తుదిశ్వాస విడిచారు. డీ కాప్రాలోని చర్లపల్లి డివిజన్లోని రెడ్డికాలనీలో నివాసం ఉంటున్న కమలమ్మకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు బొంతు రామ్మోహన్ సంతానం. అభిమానుల సందర్శనార్థం ఆమె పార్థివదేహాన్ని రెడ్డి కాలనీలోని బొంతు రామ్మోహన్ నివాసంలో ఉంచనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు అంతిమ యాత్ర రెడ్డి కాలనీ నుంచి ప్రారంభం కానుంది. మల్లాపూర్ లోని స్వర్గధామంలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అపవిత్రానికి ప్రాయశ్చిత్తం.. మహామంత్రాన్ని జపించండి: డిప్యూటీ సీఎం పవన్



విశ్వంభర, తిరుమల: శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ప్రాయశ్చిత్త' దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. కలియుగ ప్రత్యక్ష దైవం బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు "ఎక్స్"లో పోస్టు పెట్టారు. "ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తిరుమల శ్రీవారి భక్తులకు ఎంతో ప్రీతిపాత్రమైన లడ్డూ మహా ప్రసాదం జంతు అవశేషాలతో కల్తీ జరిగి మహా అపచారానికి గురైంది. దీన్ని నిరసిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులందరూ ఈ డిజైన్లో మీ ఫోటో పెట్టుకుని "ఓం నమో నారాయణాయ" మహా మంత్రాన్ని జపించాలి. జరిగిన అపవిత్రానికి ప్రాయశ్చిత్తంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామిని క్షమాపణ వేడుకోవాలి. మన ఆలయ సంప్రదాయాలు, సనాతన ధర్మం పవిత్రతను కాపాడుకోవాలని పిలుపునిస్తున్నా" అని ట్వీట్ చేశారు. సెప్టెంబర్ 22న గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీదశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో పవన్ దీక్ష చేపట్టారు. 11 రోజులపాటు దీక్ష కొనసాగించిన అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నారు.

# తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీపై లోతైన విచారణ చేస్తాం

## ◆సిట్ చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

విశ్వంభర,తిరుపతి: తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీపై లోతైన విచారణ చేస్తామని సిట్ చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి తెలిపారు. తిరుపతి తూర్పు పోలీసు స్టేషన్లో నమోదైన కేసు సిట్‌కు బదిలీ అయిందని చెప్పారు. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ డెయిరీపై విచారణ చేస్తామని పేర్కొన్నారు. సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు నిర్వహిస్తున్నారని వివరించారు. కల్తీ నెయ్యికి బాధ్యులైన అందరినీ విచారిస్తామన్నారు. నివేదిక సమర్పించడానికి కాలపరిమితి లేదని తెలిపారు.
కల్తీ నెయ్యి వ్యవహారంపై రెండో రోజు 'సిట్' విచారణ సాగుతోంది. తిరుపతి పోలీసు అతిథి గృహంలో మరోసారి సిట్ సభ్యులు భేటీ అయ్యారు. మూడు బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టనున్నారు. డీఐజీ గోపీనాథ్ జెట్టీ, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అదనపు ఎస్పీ వెంకటరావు నేతృత్వంలో దర్యాప్తు చేస్తున్నారు. తితిదే ప్రొక్యూర్మెంట్ జీఎం ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలను సిట్ బృందం పరిశీలిస్తోంది. తితిదే బోర్డు దగ్గర నుంచి అధికారులు, సిబ్బంది పాత్ర వరకు అన్ని అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం ఈవో శ్యామలరావును వారు కలవనున్నారు. ఆయన్ను అడిగి పూర్తి వివరాలు తెలుసుకోనున్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ సభ్యులు పలు ప్రాంతాలకు వెళ్లి విచారణ చేపట్టనున్నారు. దుండిగల్ లో ఏఆర్ డెయిరీ ఫుడ్స్ సంస్థను పరిశీలించనున్నారు. తమిళనాడుకూ వెళ్లనున్నారు. తిరుమలలో లడ్డూపోటు, విక్రయ కేంద్రాలను మరో బృందం పరిశీలించనుంది. లడ్డూ తయారీ ముడి సరుకులపై ఆరా తీయనున్నారు. తయారీలో పాల్గొంటున్న శ్రీవైష్ణవులను ప్రశ్నించనున్నారు. తితిదే పరిపాలన భవనంలో మరో బృందం విచారణ చేపట్టనుంది. నెయ్యి కొనుగోలు, ఒప్పందాలు పరిశీలించనుంది. దీనికి సంబంధించి తితిదే, ఏఆర్ డెయిరీ మధ్య ఒప్పందాలపై ఆరా తీయనున్నారు.



# తప్పు జరిగితే ఇప్పటివరకు ఎందుకు విచారణ చేయలేదు: మాజీ మంత్రి వెల్లంపల్లి



**విశ్వంభర, అమరావతి:** ఆధారాలు లేకుం డానే తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ జరి గిందని అడ్డమైన ఆరోపణలు చేశారని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. తప్పు జరిగితే ఇప్పటివరకు ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. ఏదో కంటితుడుపు కోసం ఇప్పుడు సిట్ వేశారని పేర్కొన్నారు. ఆధారాలు లేకుండా ముఖ్యమం త్రే ఆరోపణలు చేశాక.. ఇక సిట్ దర్యాప్తు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని తెలి పారు. ఏఆర్ ఫుడ్స్ నిజంగానే తప్పు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని డిమాండ్ చేశారు. సనాతన ధర్మం గతంలో లేనట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతు న్నారని వెల్లంపల్లి విమర్శించారు. చెప్పులు వేసుకుని దీక్షలు చేయడం పవన్ కల్యాణ్‌కే చెల్లిందని అన్నారు. ఇలాంటి దారుణాలను మేం ఎప్పుడూ చూడలేదని అన్నారు. మాట లు చెప్పే ముందు సనాతన ధర్మాన్ని పవన్ కల్యాణ్ పాటించాలని సూచించారు. నెయ్యిలో కల్తీ జరిగిందని ఎన్‌డీడీబీ రిపోర్టు వచ్చిన రెండు నెలల వరకు దాన్ని ఎందుకు బయటపెట్టలేదని వెల్లంపల్లి శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఆ రిపోర్టు గురించి టీడీపీ ఆఫీసులో మాట్లాడటం ఏంటని నిలదీశారు. అసలు చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రా? టీటీడీ ఈవోనా? అని మండిపడ్డారు. చంద్ర బాబు రాజకీయాల కోసం ఎంతకైనా తెగించే రకమని విమర్శించారు. హరికృష్ణ మృతదేహం పక్కనే పొత్తుల గురించి చర్చించిన నీచ చరిత్ర చంద్రబాబుది అని మండిపడ్డారు. సూపర్‌సిక్స్ పథకాల నుంచి డైవర్షన్ కోసమే చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు విచా రణ జరపాలని డిమాండ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేసిన చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. చేసిన తప్పును ఒప్పుకుంటూ చంద్రబాబు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని అన్నారు. చంద్రబాబూ నీ తప్పు ఒప్పుకో.. లేకపోతే వేంకటేశ్వర స్వామి ఒప్పు కోడని విమర్శించారు.

# తిరుమలలో మరోసారి చిరుత కలకలం



**విశ్వంభర, తిరుపతి:** తిరుమలలో చిరుత సంచారం మరోసారి కలకలం సృష్టించింది. శనివారం రాత్రి శ్రీవారి మెట్టు మార్గంలోని కంట్రోల్ రూమ్ వద్దకు చిరుత రావడంతో కుక్కలు వెంటపడ్డాయి. చిరుతపులి వాటిపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. అందులోకి వెళ్లి తాళాలు వేసుకున్నారు. అనంతరం అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. తిరుమలలో మరోసారి చిరుత సంచారంతో భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. టీటీడీ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు చిరుత జాడను గుర్తించేందుకు రంగంలోకి దిగారు. గతేడాది తిరుమలలో చిరుత దాడిలో ఆరేండ్ల చిన్నారి మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో ఆరు చిరుతలను బంధించి జూపార్క్‌కు తరలించారు.

# ఏపీలో వరద సాయం.. ఇప్పటి వరకు ఖాతాల్లో రూ.569 కోట్లు జమ



**విశ్వంభర, అమరావతి:** విజయవాడ సహా ఏపీలో భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు ఇటీవల పరిహారం విడుదలైంది. ఆస్తి, పంట నష్టం కింద సుమారు 4 లక్షల మందికి రూ.602 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు ప్రజల ఖాతాల్లో రూ.569 కోట్ల సాయం జమ అయింది. క్రియాశీలంగా లేని ఖాతాదారులకు పరిహారం సోమవారం చెల్లించనున్నారు. మరోవైపు వరద సాయంలో భాగస్వాములైన వారితో సీఎం చంద్రబాబు సోమవారం విజయవాడ కలెక్టరేట్లో భేటీ కానున్నారు. వారికి ధన్యవాదాలు తెలపనున్నారు.

# అప్పులు, ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి



**విశ్వంభర, అమరావతి:** ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోందని వైఎస్సార్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ మేనమామ పి.రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. ఈ వంద రోజుల్లో 30 వేల కోట్ల అప్పు చేసి ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియదని విమర్శించారు. అప్పులు, ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ అంటూ ప్రజల్ని మభ్యపెట్టి చేతులెత్తేశారని, దీన్ని కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన టీటీడీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఇలాంటి నీచమైన పాలిటిక్స్ చేసే వారు ప్రపంచంలో ఎక్కడా ఉండరని అన్నారు. నెయ్యి వచ్చింది, టెస్ట్ చేసింది అంతా చంద్రబాబు హయాంలోనే జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చాకే టెండర్లు పిలిచారని, ఆ తర్వాతే సరఫరా కూడా జరిగిందని తెలిపారు. మార్చి 16 నుంచి తమ ప్రమేయం లేదని రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. తిరుమల, తిరుపతిలో రెండు ల్యాబ్స్ ఉన్నాయని.. అక్కడ అన్ని పరీక్షలు జరుగుతాయని చెప్పారు. వాస్తవానికి ఉన్నతస్థాయి పరీక్షల కోసం మైసూర్ సీఎఫ్‌టీఆర్ఐకి పంపుతారని.. కానీ ఈ శాంపిల్స్‌ను గుజరాత్ ఎన్‌డీడీబీకి పంపించారని చెప్పారు. ముందు రోజు ఎన్‌డీడీబీ ప్రస్తుత చైర్మన్ మనీషా, మాజీ చైర్మన్ వర్ష ఇద్దరూ శ్యామలరావును కలిశారని.. ఆ తర్వాతే ఈ రిపోర్టు వచ్చిందని తెలిపారు. గూడుపుఠాణీ చేసి జగన్‌పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. నెయ్యి కల్తీ అంశంపై ఈవో, ముఖ్యమంత్రి వేర్వేరు స్టేట్‌మెంట్లు ఇచ్చారని, రెండు నెలల తర్వాత ఈ నివేదిక విడుదల చేయడంలో ఆంతర్యమేంటని రవీంద్రనాథ్ రెడ్డి ప్రశ్నించారు. కీలకమైన టీటీడీ రిపోర్టును టీడీపీ ఆఫీసులో విడుదల చేయడమేంటని నిలదీశారు. ఇవన్నీ చూస్తుంటే పెద్ద కుట్ర జరిగిందని స్పష్టమవుతుందని అన్నారు. హిందువులను వైఎస్ జగన్‌కు దూరం చేయాలని కుట్ర పన్నారని స్పష్టమవుతుందని రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. లడ్డూనే కాదు.. ఏ ఆహార పదార్థాల్లోనైనా జంతువుల కొవ్వు కలిపితే రెండు రోజుల్లోనే దుర్వాసన వస్తుందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. కేవలం వైసీపీని దెబ్బతీయాలని ఎన్డీయే భాగస్వాములు అంతా కలిసి చేసిన కుట్ర అని విమర్శించారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారని అన్నారు. వైఎస్ జగన్ తిరుమల వెంకన్న దర్శనానికి వెళుతుంటే అడ్డుకుని, మేమెప్పుడు అడ్డుకున్నామంటూ బుకాయిస్తున్నాడని రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. వైసీపీ నోటీసులిచ్చి, పోలీసులతో అడ్డుకున్నారని విమర్శించారు. పోలీస్ యాక్ట్ 30 పెట్టి వైసీపీ నాయకులను అడ్డుకుంటారా? ఇతర పార్టీల వాళ్లు తిరుమల చేరుకున్నా యాక్ట్ అమలు కాదా అని ప్రశ్నించారు. దమ్ముంటే సీబీఐ విచారణకు ఒప్పుకోమని సవాలు విసిరారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రధాని మోదీకి ఇప్పటికే వైఎస్ జగన్ లేఖ రాశారని చెప్పారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, బాబుకు తొందరలోనే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

# ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.. చంద్రబాబుపై మాజీ మంత్రి ఫైర్



**విశ్వంభర, తాడేపల్లి:** ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ మంత్రి మేరుగు నాగార్జున విమర్శించారు. కూటమి ఎమ్మెల్యేలు రౌడీల్లా వ్యవహరిస్తున్నారని.. దగ్గరుండి మరీ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు సైతం దాడులు చేసే వారికే సలాం కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం మేరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ సీఎం చంద్రబాబు వైఖరి వల్లే ఇన్ని దారుణాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ దాడులను ఆపాలని చంద్రబాబు ఏనాడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు తప్పుడు దారిలో నడిస్తే చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. అదే చంద్రబాబు హయాంలో ప్రత్యర్థులు కదిలినా మెదిలినా కేసులు పెడుతున్నారని అన్నారు. మక్కెలు విరగ్గొడతానంటూ ఏకంగా సీఎం చంద్రబాబే మాట్లాడటం దేనికి సంకేతం అని నిలదీశారు. మూడు నెలల్లోనే ఇంతటి దారుణాలు జరిగాయని.. వీటికి ఎవరు బాధ్యులని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు దాడులు చేసేందుకు సీఎం చంద్రబాబే లైసెన్సులు ఇచ్చారని మండిపడ్డారు.

# ఏపీలో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు

## చైర్మన్ మంత్రి నారా లోకేశ్



**విశ్వంభర, అమరావతి:** స్పీడ్ ఆఫ్ డూయిం గ్ బిజినెస్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేసింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ జీవోను విడుదల చేసింది. ఫోరం చైర్మన్‌గా మంత్రి నారా లోకేశ్ వ్యవహరించనున్నారు. రెండేళ్ల కాలపరిమితితో ఇది పని చేయనుంది. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం, పారిశ్రామికవేత్తల మధ్య అనుసంధాన కర్తగా ఈ ఫోరం పనిచేయనుంది. ప్రభుత్వ శాఖలను ఆర్టీజీఎస్ శాఖ సమన్వయం చేయనుంది.

# ఆళ్ల నానిపై చీటింగ్ కేసు నమోదు



**విశ్వంభర, ఏలూరు:** మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నానిపై చీటింగ్ కేసు నమోదయ్యింది. ఆళ్ల నానితో పాటు మరికొందరిపై ఏలూరు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో శాంతినగర్ లక్ష్మీకృష్ణ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో వైసీపీ నాయకుడు దిరిశాల వరప్రసాద్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. నాలుగో అంతస్తులో ప్రచారం ముగించుకుని కిందకు దిగేందుకు అందరూ ఒక లిఫ్ట్ ఎక్కారు. ఆ సమయంలో అది ఫెయిల్ అయ్యి ఒక్కసారిగా కిందకు పడిపోవడంతో లిఫ్ట్‌లో ఉన్నవారంతా ఒకరిపై మరొకరు పడిపోయారు. ఈ ఘటనలో ప్రచారంలో పాల్గొన్న నాగమణి అనే మహిళ తీవ్రంగా గాయపడింది. దీంతో ఆమెను స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆనాడు జరిగిన ఎన్నికల ప్రచారంలో సచివాలయ ఉద్యోగులతో పాటు వాలంటీర్లు కూడా పాల్గొన్నారు. ఈ విషయం తెలిస్తే ఎన్నికల సంఘం నుంచి ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశంతో ఈ ప్రమాదాన్ని సీక్రెట్‌గా ఉంచేశారు. బాధితురాలు నాగమణి వైద్య ఖర్చులు పెట్టుకోవడంతో పాటు ప్రమాద బీమా వచ్చేలా చేస్తామని, ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకుంటామని అప్పటి మంత్రి ఆళ్ల నాని హామీ ఇచ్చారు. దీంతో నాగమణి కూడా సైలెంట్‌గానే ఉన్నారు. కానీ ఆ తర్వాత మంత్రి ఆళ్ల నాని, ఇటు వాలంటీర్లు ఎవరూ పట్టించుకోలేదు. నష్టపరిహారం కూడా రాలేదు. దీనిపై బాధితురాలు గట్టిగా అడగ్గా వైసీపీ నాయకులు బెదిరించారు. దీంతో బాధితురాలు న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు త్రీటౌన్ పోలీసులు శనివారం రాత్రి ఆళ్ల నాని, దిరిశాల వరప్రసాద్, సుధీర్ బాబు, జీలూ ఖాన్, కురెళ్ల రాంప్రసాద్‌తో పాటు ప్రైవేటు వైద్యులు సునీల్ సందీప్, లక్ష్మీకృష్ణ రెసిడెన్సీ ప్రెసిడెంట్, సెక్రటరీలపై కేసు నమోదు చేశారు.

# చంద్రబాబు అంటేనే దోపిడీ, మోసం, దగా

## ◆విజయసాయి రెడ్డి విమర్శలు



**విశ్వంభర, అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌పై వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సెటైర్లు వేశారు. వీళ్లిద్దరూ ఇతరుల సంతోషాన్ని చూసి ఓర్వలేక దుఃఖిస్తుంటారని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు అంటేనే దోపిడీ, మోసం, దగా అంటూ విజయసాయి రెడ్డి విమర్శలు గుప్పించారు. సంపద సృష్టి లేదు.. 40 ఏళ్ల అనుభవం లేదు.. వంకాయ లేదు.. అంతా దోపిడీనే అని విమర్శించారు. మళ్లీ 3 వేల కోట్ల అప్పు చేశారు.. ఈ డబ్బంతా ఎక్కడికి పోతుందని ప్రశ్నించారు. కార్పొరేషన్‌కు గ్యారంటీ ఇచ్చి తెచ్చిన అప్పుతో కలిసి ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు తెచ్చి అప్పు దాదాపు 50 వేల కోట్లపై మాటే అని విజయసాయి రెడ్డి అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకునే నాటికి జీతాలు చెల్లించి ఖజానాలో ఉన్న డబ్బు దాదాపు 7 వేల కోట్లు అని.. అది కాకుండా కేంద్రం నుంచి వివిధ పద్దుల కింద వచ్చిన డబ్బు కూడా ఉందని తెలిపారు. అయినప్పటికీ పిల్లలు తినే గోరుముద్దతో సహా జగన్ 38 సంక్షేమ పథకాల్లో ఏ ఒక్కటీ చంద్రబాబు నడిపించడం లేదన్నారు. పాత బిల్లులు చెల్లించడం లేదని పేర్కొన్నారు. 7800 కోట్ల రూపాయల వరద నష్టం అని అంచనా వేసి కేంద్రానికి 10 రోజుల క్రితమే నివేదిక పంపినా, ఇప్పటివరకు సాయం గురించి ప్రకటన రాలేదని అన్నారు. అంతా దోపిడీ, మోసం, దగా అని విమర్శించారు.

# కొండపైకి వెళ్లడానికి మాజీ సీఎం అఫిడవిట్ ఎందుకు ఇవ్వాలి: పోసాని

**విశ్వంభర, అమరావతి:** కొండపైకి వెళ్లడానికి మాజీ సీఎం వైఎస్ జగన్ అఫిడవిట్ ఎందుకు ఇవ్వాలని పోసాని కృష్ణమురళి ప్రశ్నించారు. ఏ ఉద్దేశంతో జగన్‌ను టార్గెట్ చేస్తున్నారని నిలదీశారు. ఓట్ల కోసం ఏ అఫిడవిట్ లేకుండా క్రిస్టియన్, ముస్లింల ఇంటికి వెళ్తారని.. అప్పుడు ఎవరికైనా అఫిడవిట్ ఇచ్చారా? అని చంద్రబాబును ప్రశ్నించారు. తాను ఒక హిందువునని, తాను, తన భార్యతో కలిసి మసీదు, చర్చి అన్నింటికీ వెళ్తామని, మాకు ఎక్కడా అఫిడవిట్ అడగలేదని చెప్పారు. చంద్రబాబు హిందూ ధర్మ పరిరక్షకుడు అని చెప్పుకుంటున్నారని పోసాని కృష్ణమురళి మండిపడ్డారు. అయ్యప్ప మాల వేసుకోవడం వల్ల మందు అమ్మకాలు జరగడం లేదన్న వ్యక్తి.. ధర్మ పరిరక్షుడా అని విమర్శించారు. మతతత్వ పార్టీ బీజేపీతో అనవసరంగా పొత్తు పెట్టుకున్నానని గతంలో చంద్రబాబు ఓ మసీదులో చెప్పాడని గుర్తుచేశారు. మోదీ అంటే కేడీ, కేడీ అంటే మోదీ అని ఎంతో ఘోరంగా తిట్టిన విషయాన్ని ప్రస్తావించారు. చంద్రబాబు లాంటి వ్యక్తి వస్తాడనే అంబేద్కర్ చాలా బలమైన రాజ్యాంగాన్ని రాశాడని పోసాని అన్నారు. అందుకే ఇలాంటి వాళ్ల నుంచి కాస్త స్వేచ్ఛగా బతుకుతున్నామని పేర్కొన్నారు. జగన్ ఏ పాపం చేశాడని.. ఆయన్ను ఎందుకింత హింసిస్తున్నారని ప్రశ్నించారు. నీ కొడుకు నారా లోకేశ్ భవిష్యత్తు కోసం జగన్‌ను నాశనం చేయాలని చూస్తున్నారా.. చంపాలని అనుకుంటున్నారా? అని నిలదీశారు.
చంద్రబాబు తిరుమలను నాశనం చేయడానికి చూస్తున్నారని పోసాని కృష్ణమురళి విమర్శించారు. ఈ విషయాన్ని భక్తులు తెలుసుకోవాలని సూచించారు. దేవుడిని నమ్మండి..మోసపూరిత కుట్రలను కాదని అన్నారు. చంద్రబాబు దేవుడి కంటే అతీతుడా అని ప్రశ్నించారు. తిరుమలకు రావద్దనడానికి చంద్రబాబు ఎవరని పోసాని నిలదీశారు. జగన్‌ది గ్రేట్ పాలిటిక్స్, చంద్రబాబుది డర్టీ పాలిటిక్స్ అని విమర్శించారు.



# టెక్ ఇండస్ట్రీ లే ఆఫ్‌ల సమస్యకు తోడైన కొత్త సవాళ్లు

- భారతీయులకుఇబ్బందికరంగా హెచ్-1బీ నిబంధనలు
- రూల్స్ కఠినం.. మనుగడ క్లిష్టం




**న్యూఢిల్లీ:** వీసా నిబంధనలను అమెరికా కఠినతరం చేయడంతో ఆ దేశంపై ఆశలు పెట్టుకున్న భారతీయులకు ఇబ్బందికర వాతావరణం ఏర్పడింది. ఇప్పటికే అమెరికన్ టెక్ ఇండస్ట్రీ లే ఆఫ్‌ల ప్రభంజనంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ఈ పరిణామాలు ఇండియన్ వర్కర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా హెచ్-1బీ వీసాలు ఉన్నవారి పరిస్థితి వర్ణనాతీతం. ఈ ధోరణితోపాటు కఠినమైన వీసా నిబంధనలను ప్రవేశపెట్టడం, దరఖాస్తు ధరను విపరీతంగా పెంచేయడం వల్ల అమెరికాలోని భారతీయ వలసదారులు, అంతర్జాతీయ విద్యార్థులు, నైపుణ్యం గల కార్మికులకు ప్రతికూల వాతావరణం ఏర్పడింది. ఇటీవల దాదాపు 438 టెక్ కంపెనీలు సుమారు 1,37,500 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. దీంతో ఆర్థిక ఒడిదొడుకులను తట్టుకుని నిలిచే కోట అని టెక్ రంగంపై గతంలో ఉన్న భావం చెదిరిపోతున్నది. ఉద్యోగాల కొరత వల్ల హెచ్-1బీ వీసాదారులపై విపరీతమైన ఒత్తిడి ఉంది. వీరు నిర్దిష్ట సమయంలో కొత్త ఉద్యోగాన్ని సంపాదించుకోగలగాలి లేదంటే, అమెరికాను విడిచిపెట్టి వెళ్లిపోవాల్సి ఉంటుంది.

### భారీగా పెరిగిన దరఖాస్తు రుసుములు..

అమెరికా వీసా విధానాల్లో ఇటీవల వచ్చిన మార్పులు ఇండియన్ వర్కర్ల పరిస్థితిని మరింత సంక్లిష్టం చేశాయి. అమెరికన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ విడుదల చేసిన 2024 అక్టోబర్ వీసా బులెటిన్ రానున్న ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉండే ఇమిగ్రెంట్ వీసాల సమాచారాన్ని వెల్లడించింది. ఇది ఈబీ-5 ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ సహా వివిధ వీసా క్యాటగిరీల్లోని దరఖాస్తుదారులకు ఆందోళనను రేకెత్తించింది. కొన్ని రంగాల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో పెట్టుబడి పెట్టినవారు రెసిడెన్సీ పొందేందుకు ఇన్వెస్టర్ వీసా అవకాశం కల్పిస్తుంది. కానీ చైనా, భారత్ నుంచి వచ్చే దరఖాస్తులకు ఈ అవకాశాలు అందడంలో విపరీతమైన జాప్యం జరుగుతున్నది. హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుము ఒక లబ్ధిదారుకు 10 డాలర్ల నుంచి 215 డాలర్లకు పెరిగింది. అంటే 2,150 శాతం పెరిగిందన్న మాట! పేపర్ ఫైలింగ్ రుసుము 460 డాలర్ల నుంచి 780 డాలర్లకు పెరిగింది. ఓ వైపు ఉద్యోగాల పరిస్థితి అనిశ్చితంగా ఉండగా, ఇంత భారీగా రుసుములు పెరగడం దరఖాస్తుదారులకు గుదిబండగా మారింది. గ్రీన్‌కార్డ్ దరఖాస్తుదారులకు కూడా నిబంధనలు మారాయి. ఐ-30 పిటిషన్ పేపర్ సబ్‌మిషన్‌కు రుసుము 675 డాలర్లకు, ఆన్‌లైన్‌లో దాఖలు చేస్తే వసూలు చేసే రుసుము 625 డాలర్లకు పెరిగింది, అసైలమ్ పిటిషన్‌లకు కొత్తగా 600 డాలర్ల ఫీజును నిర్ణయించారు. ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఎఫ్, ఎం, జే వీసాల కోసం దరఖాస్తు చేస్తే, పాస్‌పోర్టులకు సంబంధించి అదనపు తనిఖీలను ఎదుర్కోవాల్సి వస్తున్నది.

# సిద్ధరామయ్య లేకున్నా సర్కార్ నడుస్తుంది కాంగ్రెస్‌ను దెబ్బ తీయడమే బీజేపీ ఉద్దేశం: ఖర్గే



**బెంగళూరు:** కర్ణాటక ముఖ్యమంత్రి పదవిలో సిద్ధరామయ్య ఉన్నా, లేకున్నా కాంగ్రెస్ (ప్రభుత్వం) కొనసాగుతుందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) కేసులో సిద్ధూ తన పదవికి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కేసులో సిద్ధూపై ఆరోపణలు ఇప్పటి వరకు రుజువు కాలేదన్నారు. గోద్రా సంఘటన జరిగినపుడు గుజరాత్ సీఎం పదవికి నరేంద్ర మోదీ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. అదే సమయంలో అమిత్ షాపై అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పరువు, ప్రతిష్ఠలను దెబ్బ తీయడం కోసం ఓ వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయవద్దని హితవు పలికారు. వారి (బీజేపీ) ఉద్దేశం కాంగ్రెస్‌ను దెబ్బ తీయడమే కానీ, ఓ వ్యక్తి కాదని చెప్పారు. కేవలం కాంగ్రెస్‌ను నాశనం చేయడం కోసం, దాని ఓటు బ్యాంకును దెబ్బ తీయడం కోసం బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు. చట్టాన్ని తన పనిని తాను చేయనివ్వండన్నారు. సమయం వచ్చినపుడు తాము పరిశీలిస్తామన్నారు. ఇప్పటి వరకు సిద్ధరామయ్యకు వ్యతిరేకంగా ఏమీ లేదని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొందరు పారిశ్రామికవేత్తలు చెల్లించాల్సిన రూ.16 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసిందని, దానితో పోల్చితే ముడా కుంభకోణం చాలా చిన్న విషయమని చెప్పారు. సిద్ధరామయ్య పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నందువల్ల ఆయనకు తాము అండగా ఉంటామని తెలిపారు.

# పోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి, ఈడ్చుకెళ్లిన కారు.. గాయాలతో మృతి



**న్యూఢిల్లీ:** రాత్రి విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ స్కూటర్‌పై పెట్రోలింగ్ చేశాడు. ఒక మలుపు వద్ద సిగ్నల్ ఇచ్చి మెల్లగా వెళ్లాడు. ఇంతలో వేగంగా వచ్చిన కారు కానిస్టేబుల్ నడుపుతున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. కొంత దూరం ఈడ్చుకెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆ కానిస్టేబుల్ మరణించాడు. కారులో ఉన్న వారు అక్కడి నుంచి పారిపోయారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. కానిస్టేబుల్ సందీప్ నైట్ డ్యూటీలో ఉన్నాడు. ఆ ప్రాంతంలో దోపిడీ కేసులు పెరుగడంతో సివిల్ డ్రెస్‌లో పెట్రోలింగ్ చేస్తున్నాడు. కాగా, ఆదివారం తెల్లవారుజామున 2:15 గంటల సమయంలో నాంగ్లోయ్ పోలీస్ స్టేషన్ నుంచి రైల్వే రోడ్డు వైపు స్కూటర్‌పై కానిస్టేబుల్ సందీప్ వెళుతున్నాడు. ఒక కారును నిర్లక్ష్యంగా నడపడాన్ని గమనించాడు. ఆ కారును ఆపమని సిగ్నల్ ఇచ్చాడు. అయితే వేగంగా ఓవర్ టేక్ చేసిన ఆ కారు, కానిస్టేబుల్ స్కూటర్‌ను ఢీకొట్టింది. పది మీటర్ల దూరం వరకు ఆ కారు ఈడ్చుకెళ్లింది. అనంతరం కారులోని వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ సందీప్‌ను హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్కడ వదిలేసిన కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ట్రక్కును ఢీకొట్టిన బస్సు నాలుగేండ్ల చిన్నారి సహా ఆరుగురు మృతి

**భోపాల్:** మధ్యప్రదేశ్‌లోని మైహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు రోడ్డు పక్కన ఆగిఉన్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో 24మంది గాయపడ్డారు. మృతుల్లో నాలుగేండ్ల చిన్నారి కూడా ఉన్నది. ప్రయాగ్‌రాజ్ నుంచి నాగ్‌పూర్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులు 45 మంది ప్రయాణికులు న్నారని వెల్లడించారు. ఈ ఘటనలో బస్సు పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. జేసీబీ, గ్యాస్ కట్టర్ సహాయంతో బస్సు డోర్ కట్‌చేసి ప్రయాణికులను బయటకు తీసుకువచ్చామని చెప్పారు. ప్రయాణికుల్లో కొందరు కిటికీలో నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారని వెల్లడించారు. గాయపడిన వారిని దవాఖానకు తరలించామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేశామని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# హెజ్‌బొల్లా మరో టాప్ కమాండర్ నబిల్ కౌక్ హతం



- ప్రకటించిన ఇజ్రాయెల్ సైన్యం..!
- దాడుల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం


**హెజ్బొల్లాః** పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతున్నది. మొన్నటి వరకు గాజాపై బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్ తాజాగా.. లెబనాన్‌పై భీకర దాడులకు పాల్పడుతున్నది. హిజ్బొల్లాను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ దళాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో లెబనాన్‌లో విధ్వంసం సృష్టిస్తున్నది. ఇప్పటికే ఆ దేశానికి చెందిన పౌరులు వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది గాయపడ్డారు. దాడుల్లో ఇప్పటికే హెజ్బొల్లా అధినేత నస్రల్లాను ఇజ్రాయెల్ హతమార్చింది. అలాగే ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ జనరల్ అబ్బాస్ నిల్ఫోరూషన్ సైతం ప్రాణాలు కోల్పోయాడు. నస్రల్లా మరణంతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించారు. తాజాగా ఇజ్రాయెల్ మరో కీలక విజయం సాధించింది. హిజ్బొల్లా కమాండ్ నబిల్ కౌక్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం ప్రకటించింది. నబిల్ కౌక్ మరణాన్ని హిజ్బొల్లా ధ్రువీకరించనప్పటికీ.. మద్దతుదారులు సోషల్ మీడియా వేదికగా సంతాప సందేశాలను పోస్ట్ చేస్తున్నారు. శుక్రవారం ఇజ్రాయెల్ జరిపిన భారీ దాడిలో నస్రల్లా ప్రాణాలు కోల్పోయిన మరునాడే నబిల్ కౌక్‌ను సైన్యం హతమార్చింది. నబిల్ ప్రస్తుతం హిజ్బొల్లా సెంట్రల్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్‌గా పని చేస్తున్నట్లు సమాచారం.

### ఇజ్రాయెల్ దాడులు.. ఇరాన్ కీలక నిర్ణయం..

బీరుట్: దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతున్నది. హెజ్బొ ల్లా అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ (%×ంతీఖువశ్రీ%) చేస్తున్న దాడులు లెబనాన్‌లో విధ్వంసం సృష్టిస్తున్నాయి. నెతన్యాహూ సైన్యం దాడుల్లో హెజ్బొల్లా అధినేత నస్రల్లాను హతమార్చి కోలుకోలేని దెబ్బకొట్టింది. మరోవైపు లక్ష్యం నెరవేరేవరకు దాడులు ఆపేది లేదని ఇజ్రాయెల్ ప్రధాని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇరాన్ (%×ఖుఅ%) కీలక నిర్ణయం తీసుకున్నది. నస్రల్లా మృతి, లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సమావేశం కావాలని కోరింది. దీంతో భద్రతా మండలిలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. కాగా, ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ జనరల్ అబ్బాస్ నిల్ఫోరూషన్ కూడా మరణించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన ఇరాన్ తమ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించింది. అయితే నస్రల్లా మరణం లెబనాన్‌కు పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

# అజ్మీర్ దర్గా ఓ శివాలయం..

## హిందూ సేన పిటిషన్‌తో రాజస్థాన్‌లో దుమారం



జైపూర్: రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాను శివాలయంగా ప్రకటించాలని హిందూ సేన జాతీయ అధ్యక్షుడు విష్ణు గుప్తా అజ్మీర్ కోర్టులో పిటిషన్ వేశారు. సంకట మోచన శివాలయంపై ఈ దర్గాను నిర్మించారని, ఏఎస్ఐ చేత సర్వే చేయించాలని కోరారు. దర్గా లోపల పూజలు చేసుకోవడానికి హిందువులకు అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ ఈ పిటిషన్‌పై స్పందిస్తూ, రాజస్థాన్‌లో 11 లోక్ సభ స్థానాలను కోల్పోయిన తర్వాత అజ్మీర్ దర్గాపై బీజేపీ వివాదం సృష్టిస్తున్నదని ఆరోపించారు. ఎంఐఎం అధినేత ఒవైసీ స్పందిస్తూ.. మైనారిటీ శాఖ స్పం దన తెలపాలని కేంద్రమంత్రి రిజుజును కోరారు.

# రైలు పట్టాలపై కాంక్రీట్ పిల్లర్.. పోలీసుల అదుపులో బాలుడు




**లక్నో:** రైళ్లను ప్రమాదాలకు గురి చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రైలు పట్టాలపై కాంక్రీట్ పిల్లర్‌ను ఉంచారు. గమనించిన లోకోపైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలును నిలిపివేశాడు. అక్కడకు చేరుకున్న ఆర్పీఎఫ్, పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టారు. రైలు పట్టాలపై పిల్లర్ ఉంచిన 16 ఏళ్ల బాలుడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మహోబ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం బందా %-% మహోబా మార్గంలోని రైల్వే ట్రాక్‌పై ఫెన్సింగ్ పిల్లర్ ఉన్నది. గమనించిన ప్యాసింజర్ రైలు లోకోపైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలును నిలిపివేశాడు. స్టేషన్ మాస్టర్‌కు సమాచారం ఇచ్చాడు. కాగా, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ పిల్లర్‌ను రైలు పట్టాల పైనుంచి తొలగించారు. ఆ మార్గంలో రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. 16 ఏళ్ల బాలుడ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. పిల్లర్‌ను రైలు పట్టాలపై తాను ఉంచినట్లు ఆ మైనర్ ఒప్పుకున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడిం చారు. మరోవైపు శనివారం బల్లియా జిల్లాలో కూడా ఇలాంటి తరహా సంఘటన జరిగింది. బైరియా ప్రాంతంలో రైల్వే ట్రాక్‌పై ఉంచిన రాయిని రైలు ఇంజిన్ ఢీకొట్టింది. రాయిని గమనించిన లోకో పైలట్ అత్యవసర బ్రేకులు వేయడంతో ఎలాంటి నష్టం జరుగలేదని రైల్వే అధికారి వెల్లడించారు.

# నేపాల్‌లో తగ్గని వరద బీభత్సం.. 112కు చేరిన మరణాల సంఖ్య



**ఖాట్మాండ్:** నేపాల్ దేశాన్ని భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తాయి. ఈ వరదలకు రాజధాని ఖాట్మండు సహా ఎనిమిది జిల్లాల్లో పెద్ద ఎత్తున మరణాలు సంభవించాయి. ఆదివారం ఉదయానికి నేపాల్ వరద మృతుల సంఖ్య 112కు చేరింది. మరో 68 మంది ఆచూకీ లేకుండా పోయారు. మృతుల్లో కావ్రే పాలన్‌చౌక్ ఏరియాకు చెందిన వారు 34 మంది, లలిత్‌పూర్‌కు చెందిన వారు 20 మంది, దాడింగ్‌కు చెందిన వారు 15 మంది, ఖాట్మండుకు చెందిన వారు 12 మంది, మక్వాన్‌పూర్‌కు చెందిన వారు ఏడుగురు, సింధ్‌పాల్ చౌక్‌కు చెందిన వారు నలుగురు, డోలఖకు చెందిన వారు ముగ్గురు, పంచ్‌తర్, భక్తపూర్ జిల్లాలకు చెందిన వారు ఐదుగురు చొప్పున ఉన్నారు. ఆ నీరంతా సమీపంలోని గ్రామాల్లోకి పోటెత్తింది. దాంతో అనేక ప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకుపోయాయి. దాదాపు 1,244 ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. దేశవ్యాప్తంగా 44 జిల్లాల్లో వరదలు బీభత్సం సృష్టించినట్లు సదరు మీడియా పేర్కొంది. పలుచోట్ల కొండచరియలు విరిగిపడటం లాంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. వరదల కారణంగా అధికారులు 39 జిల్లాల్లో రహదారులను పూర్తిగా మూసివేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపట్టినట్లు స్థానిక మీడియా తెలిపింది. దాదాపు 3 వేల మంది భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు పేర్కొంది. ఇప్పటివరకు వెయ్యి మంది వరకు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

# కుంభమేళాకు 992 ప్రత్యేక రైళ్లను నడపనున్న భారతీయ రైల్వే..!



**ప్రయాగ్‌రాజ్:** కుంభమేళా కోసం పెద్ద సంఖ్యలో ప్రత్యేక రైళ్లను నడిపేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. కుంభమేళా సందర్భంగా 992 ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు సీనియర్ రైల్వే అధికారి ఒకరు తెలిపారు. వచ్చే ఏడాది జనవరిలో ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగనున్నది. ప్రత్యేక రైళ్లను నడపడంతో పాటు వివిధ మౌలిక సదుపాయాలు, ప్రయాణికులకు సౌకర్యాల కల్పన కోసం మంత్రిత్వశాఖ రూ.933 కోట్లను సైతం కేటాయించింది. ప్రస్తుతం రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్ డివిజన్, పరిసర ప్రాంతాల్లోనూ రైళ్ల రాకపోకలు సాఫీగా సాగేందుకు రూ.3,700 కోట్లతో రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జనవరి 12 నుంచి ప్రారంభమయ్యే కుంభమేళా సందర్భంగా భారీ సంఖ్యలో భక్తుల రద్దీని ఎదుర్కొనేందుకు ఏర్పాట్లను సమీక్షించేందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పాటు రవ్‌నీత్ సింగ్ బిట్టు, వీ సోమన్న సమావేశాలు నిర్వహించారు. సన్నాహాలను పరిశీలించేందుకు ఉత్తర రైల్వే, ఉత్తర మధ్య రైల్వే, ఈశాన్య రైల్వే జోన్లకు చెందిన జనరల్ మేనేజర్లు సహా సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కుంభమేళాకు 30 నుంచి 50కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. వివిధ నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు 6,580 సాధారణ రైళ్లతో పాటు 992 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే మంత్రిత్వ శాఖ యోచిస్తోంది. సీనియర్ రైల్వే అధికారి మాట్లాడుతూ 2019లో జరిగిన కుంభమేళాకు 24 కోట్ల మందికిపైగా ప్రజలు హాజరయ్యారని తెలిపారు. ఆ సమయంలో 5వేల సాధారణ, అదనంగా 694 ప్రత్యేక రైళ్లను నడిపించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక రైళ్ల సంఖ్యను 42శాతం పెంచి 992 నడిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇంకా రైళ్లను పెంచాల్సిన అవసరం ఉంటే.. బ్యాకప్ ప్లాన్‌తో సిద్ధంగా ఉన్నామన్నారు. వివిధ ఓవర్ బ్రిడ్జి పనులకు సుమారు రూ.440 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మరో అధికారి తెలిపారు. మిగతా రూ.495కోట్లతో స్టేషన్‌లకు వెళ్లే రోడ్ల మరమ్మతులు, ప్లాట్‌ఫారమ్‌లు, చుట్టుపక్కల సీసీ కెమెరాల ఏర్పాటు, స్టేషన్లలో వెయిటింగ్ హాల్స్‌తో పాటు ప్రయాణికుల కోసం అదనపు వసతి యూనిట్లు, వైద్య సదుపాయాలు తదితర కార్యకలాపాల కోసం వెచ్చించనున్నట్లు తెలిపారు. వారణాసి-ఝూన్సీల మధ్య రైల్వే లైన్ల డబ్లింగ్ పూర్తయ్యిందని.. ప్రయాగ్‌రాజ్-రాంబాగ్-ఝూన్సీ, జంఘై-ఫఫమౌ లైన్లు కుంభమేళాకు ముందే సిద్ధం చేస్తామని అధికారులు వివరించారు.

# మూడో రోజూ ఆట రద్దు

- డ్రా దిశగా కాన్పూర్ టెస్టు
- మిగిలింది రెండే రోజులు



**కాన్పూర్ :** కాన్పూర్ వేధికగా భారత్ బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న టెస్టులో మూడో రోజు కూడా రద్దైంది. రెండో రోజు మాదిరిగానే ఆదివారం కూడా ఒక్క బంతి పడకుండానే ఆట రద్దైంది. అయితే ఆదివారం పెద్దగా వర్షం అంతరాయం లేకపోయినా, మైదానం చిత్తడిగా మారడం వల్ల ఆటను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ఇక తొలి రోజు కేవలం 35 ఓవర్ల ఆట కొనసాగింది. ప్రస్తుతం బ్యాటింగ్ చేస్తున్న బంగ్లాదేశ్ 1073 స్కోర్‌తో ఉంది. క్రీజులో మొమినుల్ హక్ (40 పరుగులు), ముష్ఫికర్ రహీమ్ (6 పరుగులు) ఉన్నారు.

**అంపైర్లు పరిశీలించినా!**

అంపైర్లు ఆదివారం ఉదయం 10 గంటలకు ఓ సారి మైదానం పరీక్షించగా, అక్కడక్కడ మైదానం సిద్ధంగా లేకపోవడం వల్ల ఆటను 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత 12 గంటలకు ఒకసారి, 2 గంటలకు మరోసారి పిచ్, మైదానాన్ని పరిశీలించి ఆట రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

**టెస్ట్ రద్దైతే భారత్‌కు ఇబ్బందా?**

ప్రస్తుతం బంగ్లాదేశ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 107/3 స్కోరుతో కొనసాగుతోంది. ఒకవేళ ఈ మ్యాచ్ డ్రాగా ముగిసినట్లయితే ఈ సిరీస్‌ను టీమ్ఇండియా 10తో కైవసం చేసుకుంటుంది. కానీ, ఈ మ్యాచ్ రద్దైనా, డ్రాగా ముగిసినా భారత్‌కు 2025 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు కాస్త సంక్లిష్టంగా మారనున్నాయి. మరి టీమ్ఇండియాకు డబ్ల్యూటీసీ ఫైనల్ ఛాన్స్‌లు ఎలా ఉన్నాయి? తర్వాత భారత్ ఎన్ని మ్యాచ్‌లు నెగ్గాలి? ఇప్పుడు చూద్దాం.

2023 25 డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్ ఇప్పటివరకు 10 మ్యాచ్‌ల్లో ఏడింట్లో నెగ్గి, 2 టెస్టుల్లో ఓడింది. మరోకటి డ్రా చేసుకుంది. దీంతో పాయింట్ల పట్టికలో ప్రస్తుతం భారత్ 71.67 శాతం (86 పాయింట్లు)తో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక ఆస్ట్రేలియా 12మ్యాచ్‌ల్లో 8 విజయాలు నమోదు చేసి 62.50 శాతం (90 పాయింట్లు)తో రెండో స్థానంలో ఉంది.

ప్రస్తుత బంగ్లా సిరీస్ తర్వాత 2025 డబ్ల్యూటీసీలో భారత్ ఇంకా 8 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో 3 మ్యాచ్‌లు న్యూజిలాండ్‌తో, 5 మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. అయితే బంగ్లా సిరీస్‌ను భారత్ 20తో కైవసం చేసుకున్నట్లైతే, మిగిలిన 8 టెస్టుల్లో భారత్ కనీసం 3 మ్యాచ్‌లు నెగ్గినా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది.

అదే భారత్ బంగ్లా టెస్టు డ్రా గా ముగిస్తే, 10తో సిరీస్ నెగ్గుతుంది. కానీ, డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే టీమ్ఇండియా తన తర్వాతి 8 టెస్టుల్లో 5 మ్యాచ్‌లు నెగ్గాల్సి ఉంటుంది. స్వదేశంలో కివీస్‌తో 3, ఆస్ట్రేలియాపై కనీసం 2 మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. అలాగే ప్రస్తుతం మూడు, నాలుగు స్థానాల్లో ఉన్న శ్రీలంక (50 పాయింట్ల శాతం), న్యూజిలాండ్ (42.86 శాతం) తమ తదుపరి మ్యాచ్‌ల ఫలితాలపై కూడా భారత్ ఫైనల్ అవకాశాలు ఆధారపడి ఉంటాయి.



## బంగ్లాతో టీ20కి 'రాజధాని ఎక్స్‌ప్రెస్'

**విశ్వంభర, క్రిడావిభాగం :** అక్టోబర్ 6 నుంచి బంగ్లాదేశ్‌తో భారత జట్టు మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడాల్సి ఉంది. ఇందుకోసం టీమిండియాను ప్రకటించారు. 15 మంది సభ్యులతో కూడిన జట్టు జాబితాను బీసీసీఐ విడుదల చేసింది. ఈ సిరీస్‌లో ఫాస్ట్ బౌలర్, 'రాజధాని ఎక్స్‌ప్రెస్'గా ప్రసిద్ధి చెందిన బీహార్‌కు చెందిన లాల్ మయాంక్ యాదవ్‌కు కూడా అవకాశం కల్పించారు. గంటకు 156.7 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరి ఐపీఎల్‌లో సంచలనం సృష్టించిన మయాంక్.. తొలిసారిగా అంతర్జాతీయ వేదికపై కనిపించనున్నాడు.
ఇక టీ20 వరల్డ్ కప్ 2021లో చివరిసారిగా భారత జట్టుకు ఆడిన వరుణ్ చక్రవర్తి కూడా తిరిగి జట్టులోకి వచ్చాడు. భారత్ తరపున ఆడని కొత్త ఆటగాళ్లు కొందరు ఉన్నారు. మయాంక్ యాదవ్‌తో పాటు హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి జట్టులో ఉన్నారు. బంగ్లాదేశ్‌తో ప్రస్తుతం టెస్ట్ సిరీస్ ఆడుతున్న ఆటగాళ్లలో ఒక్కరికి కూడా టీ20 జట్టులో చోటుదక్కలేదు.

**బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు జట్టు ఇదే..**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, జితేష్ శర్మ (వికెట్ కీపర్), అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్.
కాగా బంగ్లాదేశ్‌తో ప్రస్తుతం జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్ ముగిసిన అనంతరం ఇరు జట్ల మధ్య 'ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ టీ20 సిరీస్ జరగనుంది. గ్వాలియర్, న్యూఢిల్లీ, హైదరాబాద్ వేదికలుగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి.

## న్యూజిలాండ్‌పై శ్రీలంక ఘన విజయం



**విశ్వంభర, క్రిడావిభాగం :** రెండు టెస్ట్‌ల సిరీస్‌ను శ్రీలంక సునాయాసంగా కైవసం చేసుకుంది. మొదటి టెస్ట్‌లో గెలుపొందిన శ్రీలంక తాజాగా గాలేలో జరిగిన రెండో టెస్ట్‌లో న్యూజిలాండ్‌కు చేదు అనుభవాన్ని రుచి చూపించింది. ఇన్నింగ్స్, 154 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓటమి చవి చూసింది. శ్రీలంక చేతిలో న్యూజిలాండ్ ఘోర పరాజయాన్ని చవి చూసింది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు కాస్త మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ భారీ ఓటమిని న్యూజిలాండ్ తప్పించుకోలేకపోయింది. ఇన్నింగ్స్, 154 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓటమి చవి చూసింది. దీంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను శ్రీలంక సునాయాసంగా కైవసం చేసుకుంది. మొదటి టెస్ట్‌లో గెలుపొందిన శ్రీలంక తాజాగా గాలేలో జరిగిన రెండో టెస్ట్‌లో న్యూజిలాండ్‌కు చేదు అనుభవాన్ని రుచి చూపించింది.
తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 602/5 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ కేవలం 88 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో లంకకు 514 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఫాలో ఆన్ ఆడిన న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో కాస్త మెరుగైన ప్రదర్శన చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (78), మిచెల్ శాంట్నర్ (67), టామ్ బ్లండెల్ (60), డ్వేన్ కాన్వే (61) అర్ధశతకాలు సాధించారు. వీరి పోరాటంతో న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 360 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టిన లంక బౌలర్ ప్రభాత్ జయసూర్య, రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీశాడు.
మొత్తానికి శ్రీలంకతో సిరీస్‌లో వైట్ వాష్ అయిన న్యూజిలాండ్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పట్టికలో కిందకు దిగజారింది. పాయింట్ల పట్టికలో ఏకంగా ఏడో స్థానానికి దిగజారిపోయింది. ఇక, అద్భుత విజయాలు సాధించిన లంక ఏకంగా మూడో స్థానానికి ఎగబాకింది. 55.56 శాతం విజయాలతో శ్రీలకం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుకుంది. ఈ పట్టికలో భారత్ (71.67 శాతం విజయాలు), ఆస్ట్రేలియా (62.50 శాతం) తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. టీమిండియా వచ్చే నెలలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడబోతోంది.

## ఐపీఎల్ 2025 మెగా వేలం..
# 10 ఫ్రాంచైజీల రిటెన్షన్ జాబితా..!





**విశ్వంభర, క్రిడావిభాగం :** ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ పాలసీని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఖరారు చేసింది. ప్రతీ ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చని శనివారం ప్రకటించింది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కార్డ్ కూడా ఉంది. అట్టిపెట్టుకున్న ఐదుగురి ఆటగాళ్ల కోసం రూ.75 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రతీ జట్టు పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచింది. రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. నాలుగు, ఐదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే రూ. 45 కోట్లు మాత్రమే మిగులుతాయి.
ఈ డబ్బుతోనే వేలంలో ఆర్‌టీఎమ్‌తో పాటు 15 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అనామక ఆటగాళ్లను రిటైన్ చేసుకోవాలనుకుంటే రూ. 4 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. గరిష్టంగా ఇద్దరు అనామక ఆటగాళ్లతో పాటు ఐదుగురు క్యాప్‌డ్ ప్లేయర్లను తీసుకోవచ్చని తెలిపింది. ఈ ఐదుగురు క్యాప్‌డ్ ప్లేయర్లలో విదేశీ ఆటగాళ్లపై ఎలాంటి పరిమితి విధించలేదు.
ఐదేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉండటంతో పాటు బీసీసీఐ కాంట్రాక్ట్ లేని ఆటగాడిని అనామక ప్లేయర్‌గా పరిగణించవచ్చని పేర్కొంది. ఇది సీఎస్‌కేకు కలిసి రానుంది. మహేంద్ర సింగ్ ధోనీని అనామక ప్లేయర్‌గా రూ. 4 కోట్లకే ఆ జట్టు తీసుకోనుంది. అయితే ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే రూ. 75 కోట్లు ఖర్చు అవనున్నాయి.
ఈ క్రమంలో ఫ్రాంచైజీలు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపకపోవచ్చు. ముంబై, కేకేఆర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్స్ మినహా ఇతర జట్లు 5గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోకపోవచ్చు.

**10 ఫ్రాంచైజీల రిటెన్షన్ జాబితా అంచనా..**

**ఆర్‌సీబీ:**
విరాట్ కోహ్లీ, మహమ్మద్ సిరాజ్, రజత్ పటీదార్, విజయ్‌కుమార్ వైశాఖ్ (అనామక), విల్ జాక్స్‌ఆర్‌టీఎమ్, యశ్ దయాల్. ఆర్‌టీఎమ్

**సీఎస్‌కే:**
రవీంద్ర జడేజా, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబేఆర్‌టీఎమ్, మతీష పతీరణ, మహేంద్ర సింగ్ ధోనీ(అనామక), తుషార్ దేశ్‌పాండే. ఆర్‌టీఎమ్

**ఢిల్లీ క్యాపిటల్స్:**
రిషభ్ పంత్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జేక్ ఫ్రెసర్ మెక్‌గర్క్ ఆర్‌టీఎమ్, ట్రిస్టన్ స్టబ్స్‌ఆర్‌టీఎమ్, అభిషేక్ పోరెల్ (అనామక). ఆర్‌టీఎమ్

**గుజరాత్ టైటాన్స్:**
శుభ్‌మన్ గిల్, రషీద్ ఖాన్, సాయి సుదర్శన్, మహమ్మద్ షమీఆర్‌టీఎమ్, డేవిడ్ మిల్లర్‌ఆర్‌టీఎమ్, రాహుల్ తేవాటియా (అనామక). ఆర్‌టీఎమ్

**లక్నో సూపర్ జెయింట్స్:**
నికోలస్ పూరన్, కేఎల్ రాహుల్, మార్కస్ స్టోయినీస్‌ఆర్‌టీఎమ్, మయాంక్ యాదవ్. ఆర్‌టీఎమ్

**కేకేఆర్:**
ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, రింకూసింగ్, వరుణ్ చక్రవర్తీ/హర్షిత్ రాణాఆర్‌టీఎమ్, శ్రేయస్ అయ్యర్/వెంకటేశ్ అయ్యర్. ఆర్‌టీఎమ్

**ముంబై ఇండియన్స్:**
జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మఆర్‌టీఎమ్, ఇషాన్ కిషన్‌ఆర్‌టీఎమ్, నెహాల్ వదేరా(అనామక). ఆర్‌టీఎమ్

**పంజాబ్ కింగ్స్:**
అర్‌షదీప్ సింగ్, జితేష్ శర్మ, లియామ్ లివింగ్ స్టోన్, శశాంక్ సింగ్ (అనామక), అషుతోష్ శర్మ(అనామక), ప్రభ్‌సిమ్రాన్ సింగ్. ఆర్‌టీఎమ్

**రాజస్థాన్ రాయల్స్:**
సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్, జోస్ బట్లర్, యుజ్వేంద్ర చాహల్/ధ్రువ్ జురెల్‌ఆర్‌టీఎమ్, సందీప్ శర్మ(అనామక)ఆర్‌టీఎమ్, రియాన్ పరాగ్. ఆర్‌టీఎమ్

**సన్‌రైజర్స్ హైదరాబాద్:**
ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, నితీష్‌కుమార్ రెడ్డిఆర్‌టీఎమ్, హెన్రీచ్ క్లాసెన్, ప్యాట్ కమిన్స్. ఆర్‌టీఎమ్



## కొత్త ఎన్‌సీఏ ప్రారంభించిన బీసీసీఐ 40ఎకరాల్లో పూర్తి వసతులతో రెడీ

**బెంగళూరు :** బెంగళూరులో కొత్తగా నిర్మించిన జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్షుడు రోజర్ బిన్నీ ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి బీసీసీఐ సెక్రటరీ జై షాతో పాటు ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా హాజరయ్యారు. ఆధునాతన హంగులతో పాటు ప్రపంచస్థాయి సదుపాయాలతో ఈ స్టేడియాన్ని నిర్మించారు. 24 ఏళ్ల క్రితం 2000ల్లో ఎన్‌సీఏను బీసీసీఐ ప్రారంభించింది. అప్పటి నుంచి చిన్నస్వామి స్టేడియం ప్రాంగణంలోనే ఎన్‌సీఏ నడుస్తోంది. ఇది సరిపోకపోవడంతో బీసీసీఐ.. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న 40 ఎకరాల్లో కొత్త ఎన్‌సీఏను నిర్మించారు. ఇందులో మూడు ప్రపంచస్థాయి మైదానాలు, ఇండోర్, ఔట్ డోర్ సహా మొత్తం 86 పిచ్‌లను ఏర్పాటు చేశారు.
ఒలింపిక్ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్, జిమ్, రీహాబిలిటేషన్ సెంటర్లను కూడా నిర్మించారు. నూతనంగా నిర్మించిన ఈ మైదానాలు ఇంగ్లండ్ కౌంటీ మైదానాలను తలపించేలా ఉన్నాయి. నూతన ఎన్‌సీఏలో నిర్మించిన మూడు మైదానాల్లో ప్రధానమైనది గ్రౌండ్ ఏ. ముంబై ఎర్ర మట్టి పిచ్‌లతో ఆధునాతన ప్రసార సౌకర్యాలతో తీర్చిదిద్దారు.
అలాగే గ్రౌండ్ బీ, సీ మైదానాలను ఆటగాళ్లు ప్రాక్టీస్ చేసుకునేందుకు అణవుగా కట్టారు. ఇందులో 11 మాండయా మట్టి పిచ్‌లతో పాటు ఒడిశా నుంచి తెచ్చిన తొమ్మిది నల్ల కాటన్ మట్టి పిచ్‌లు ఉన్నాయి. అంతేకాకుండా ఆధునాతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. వర్షం పడినప్పుడు ఆటకి అంతరాయం కలగకుండా ఈ పిచ్‌లు త్వరగా సిద్ధమవుతాయి.
వీటితో పాటు 45 ఔట్ డోర్ నెట్ ప్రాక్టీస్ పిచ్‌లను కూడా ఏర్పాటు చేశారు. యూకే, ఆస్ట్రేలియా నుంచి ప్రీమియం టర్ఫ్‌లతో 8 పిచ్‌లను సిద్ధం చేశారు. ఇంటిగ్రేటెడ్ కెమెరాలు, సహజ కాంతి కోసం గాజు పలకలు, అతి పెద్ద జిమ్, 3 వేల స్క్వేర్ యార్డ్స్‌లో అతి పెద్ద డ్రెస్సింగ్ రూంలను నిర్మించారు.

## కోహ్లీ రికార్డ్ బ్రేక్ చేసిన హ్యారీ బ్రూక్

**లార్డ్స్ :** ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగుతున్న బ్రూక్.. ఆదివారం జరిగిన చివరి వన్డేలోనూ అదే జోరు కనబర్చాడు. 52 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్‌లతో 72 పరుగులు చేశాడు. ఓపెనర్ బెన్ డక్కెట్ (91 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 107)తో కలిసి నాలుగో వికెట్‌కు 132 పరుగులు జోడించాడు. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో హ్యారీ బ్రూక్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఓ ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో ఆస్ట్రేలియాపై అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. 5 వన్డేల్లో ఓ సెంచరీతో పాటు రెండు హాఫ్ సెంచరీలు బాదిన హ్యారీ బ్రూక్.. 312 రన్స్ చేశాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ రికార్డును హ్యారీ బ్రూక్ అధిగమించాడు. 2019లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో కోహ్లీ 310 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు ఇదే రికార్డ్‌గా ఉండగా.. తాజాగా హ్యారీ బ్రూక్ బద్దలు కొట్టాడు.
ఈ జాబితాలో హ్యారీ బ్రూక్(312), కోహ్లీ(310) తర్వాత ధోనీ(285), ఇయాన్ మోర్గాన్(278), బాబర్ ఆజామ్(276) ఉన్నారు. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి రెండు వన్డేలు ఓడి 02తో నిలవగా.. హ్యారీ బ్రూక్ సంచలన బ్యాటింగ్‌తో వరుసగా రెండు విజయాలు అందించాడు. మూడో వన్డేలో 110 పరుగులతో సత్తా చాటిన బ్రూక్.. 46 పరుగులతో ఇంగ్లండ్‌ను గెలిపించాడు.
నాలుగో వన్డేలో 58 బంతుల్లో 87 పరుగులు చేసి 186 పరుగుల భారీ విజయాన్ని అందించాడు. చివరి వన్డేలో క్విక్ ఫైర్ నాక్‌తో భారీ స్కోర్ అందించాడు.
ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 309 పరుగులకు కుప్పకూలింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆరోన్ హార్డీ, ఆడమ్ జంపా, గ్లేన్ మ్యాక్స్‌వెల్ రెండేసి వికెట్లు తీయగా.. ట్రావిస్ హెడ్ 4 వికెట్లు పడగొట్టాడు.



# ఈపీఎఫ్‌వో సరికొత్త రూల్




**విశ్వంభర, బిజినెస్ :** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ చందాదారులు ఏదైనా అత్యవసరమైన సమయాల్లో డబ్బులు కావాలంటే దొరకని పరిస్థితి ఉంటుంది. ఇప్పుడు అటువంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ఈపీఎఫ్‌వో సరికొత్త రూల్ తీసుకువచ్చింది. ఇప్పుడు, ఉద్యోగులు తమ వ్యక్తిగత ఆర్థిక అవసరాల కోసం ఒకేసారి లక్ష రూపాయల వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఉన్న రూ. 50,000 పరిమితి ఉండేది. కానీ నిబంధనలు మార్చిన తర్వాత లక్ష రూపాయల వరకు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు వచ్చింది. ఈ విషయాన్ని ఇటీవల కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయా ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు.

**6 నెలలు పూర్తి కాకున్నా డబ్బులు తీసుకోవచ్చు:**

ప్రస్తుత ఉద్యోగంలో చేరి ఆరు నెలలు కూడా పూర్తి కాకున్నా కూడా డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చు. వివాహం, వైద్య చికిత్సల వంటి సందర్భాల్లో ఉద్యోగులను డబ్బు అత్యవసరంగా ఉంటుంది. అలాంటి సమయంలో ఈ నిబంధన ఎంతగానో మేలు జరగనుంది.
202324 ఆర్థిక సంవత్సరానికి పీఎఫ్ ఖాతాలపై 8.25 శాతం వడ్డీ రేటును ప్రభుత్వం అందిస్తోంది. ఈ వడ్డీ రేటు మధ్య తరగతి వేతన జీవులకు చాలా కీలకం. మరో కీలక సంస్కరణను కూడా సర్కారు తీసుకొచ్చింది. గతంలో, EPFO పార్ట్‌నర్‌షిప్ నుంచి మినహాయించిన కంపెనీలను ప్రభుత్వ రంగ 'రిటైర్మెంట్ ఫండ్ మేనేజర్'కు మార్చడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇలా మినహాయింపు పొందిన సంస్థలు, ప్రధానంగా 1954లో ఈపీఎఫ్‌వో ఏర్పాటుకు ముందున్న పదవీ విరమణ పథకాల్లో ఉన్నాయి. ఆ సంస్థలు ఇప్పుడు ఈపీఎఫ్‌వో కిందకు వచ్చే ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు.
అలాగే ప్రస్తుతం ఉన్న రూ. 15,000 ఆదాయ పరిమితిని పెంచడానికి కూడా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిపైన ఉన్న వాళ్లు ప్రావిడెంట్ ఫండ్‌కు కాంట్రిబ్యూట్ చేయడం తప్పనిసరి. రూ.15,000 కంటే ఎక్కువ సంపాదిస్తున్న ఉద్యోగులకు, రిటైర్మెంట్ సేవింగ్స్ అండ్ పెన్షన్ కోసం తమ ఆదాయంలో ఎంత కేటాయించాలనుకుంటున్నారో నిర్ణయించుకునేందుకు ఇప్పుడు ఎక్కువ సౌలభ్యం లభిస్తోంది. అంతేకాదు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్‌కు (ESI) వర్తించే రూ. 21,000 థ్రెషోల్డ్‌ని పెంచే ప్రణాళికలు కూడా కేంద్ర ప్రభుత్వం టేబుల్‌పై ఉన్నాయి.

## మైసూర్ మెడికల్ కాలేజీ శతాబ్ది ఉత్సవాల్లో వాల్గో ఇన్‌ఫ్రా 5జీ , డేటా సేవలను ప్రారంభించిన సిద్ధరామయ్య



**విశ్వంభర , మైసూర్ :** ఒక ముఖ్యమైన పరిణామంలో, సంస్థ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మైసూర్ మెడికల్ కాలేజీలో వాల్గో ఇన్‌ఫ్రా యొక్క 5G నెట్‌వర్క్ , డేటా సేవలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభించారు. వాల్గో ఇన్‌ఫ్రా సీఈఓ, ఎండీ నెం.1 శ్రీధర్ రావు, వైద్య విద్య మంత్రి శరణ్ పీ ప్రకాష్, సుజాతా రాథోడ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డాక్టర్ కేఆర్ వంటి గౌరవనీయ అతిథుల సమక్షంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రారంభించబడింది. దాక్షాయణి మైసూర్ మెడికల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డీన్, అనేక ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన టెక్నాలజీ కంపెనీ వాల్గో ఇన్‌ఫ్రా, మైసూర్ మెడికల్ కాలేజ్ క్యాంపస్‌కు అత్యాధునిక 5G మరియు డేటా సేవలను తీసుకువచ్చింది, విద్యార్థులు, సిబ్బంది మరియు రోగులు వేగవంతమైన ఇంటర్నెట్ కనెక్టివిటీకి ప్రాప్యతను కలిగి ఉండేలా చూసుకున్నారు. ఈ చారవ కళాశాల యొక్క డిజిటల్ అవస్థాపనలో విప్లవాత్మక మార్పులు మరియు మొత్తం విద్య మరియు ఆరోగ్య సంరక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి సెట్ చేయబడిందని అన్నారు.
మైసూర్ మెడికల్ కాలేజీ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ ల్యాండ్‌మార్క్ ఈవెంట్‌లో భాగమైనందుకు మేము థ్రిల్‌గా ఉన్నామని వాల్గో ఇన్‌ఫ్రా సీఈఓ, ఎండీ నెం.1 శ్రీధర్ రావు అన్నారు. "మా అత్యాధునిక 5G మరియు డేటా సేవలను అందించడం ద్వారా, కళాశాల మరియు దాని వాటాదారులకు వారి విద్యా మరియు పరిశోధన ప్రయత్నాలకు మద్దతునిస్తూ సరికొత్త సాంకేతిక పురోగతులతో సాధికారత కల్పించడం మా లక్ష్యం అని తెలిపారు.
భారతదేశంలోని పురాతన వైద్య సంస్థలలో ఒకటైన మైసూర్ మెడికల్ కాలేజీ, ఈ ప్రాంతం యొక్క ఆరోగ్య సంరక్షణ దృశ్యాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది. వాల్గో ఇన్‌ఫ్రా యొక్క అత్యాధునిక సాంకేతికత యొక్క ఏకీకరణతో, కళాశాల దాని సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు దాని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ప్రపంచస్థాయి డిజిటల్ అవస్థాపనకు ప్రాప్యతను అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమానికి వైద్య విద్య మంత్రి శరణ్ పి. ప్రకాష్, సుజాత రాథోడ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, మైసూర్ మెడికల్ కాలేజీ, డాక్టర్ కేఆర్ దాక్షాయణి మైసూర్ మెడికల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డీన్, మహదేవప్ప ఇంచార్జి మంత్రి, నాగేంద్ర కేఆర్ పేట్ జడ్పీ చైర్‌పర్సన్, హరీష్‌గౌడ ఎమ్మెల్యే, మైసూర్ డీఐజీ, కలెక్టర్, కర్ణాటకలోని అన్ని హాస్పిటల్ డీన్‌లు, సీఎం సమన్వయంతో మీడియా సలహాదారు ప్రభాకర్ పాల్గొన్నారు.

# చిన్నారుల కోసం సాయి దుర్గతేజ్ భారీ విరాళం





ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం 20 లక్షల రూపాయల విరాళం అందించాడు సాయి దుర్గ తేజ్. అలాగే విజయవాడలోని అమ్మ అనాథ(శమంతో పాటు పలు సేవా సంస్థలకు భారీగా విరాళాలు ఇచ్చాడు. తాజాగా మరోసారి తన విశాల హృదయాన్ని చాటుకున్నాడీ మెగా హీరో. మెగా మేనల్లుడు, సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బైక్ యాక్సిడెంట్ కారణంగా చాలా రోజుల పాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఈ క్రేజీ హీరో రీఎంట్రీలో అదరగొడుతున్నాడు. విరూపాక్షితో వంద కోట్ల సినిమాను ఖాతాలో వేసుకున్న సాయి ఆ తర్వాత పవన్ తో కలిసి బ్రో సినిమాలనూ సందడి చేశాడు. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంటున్నాడీ మెగా హీరో. అదే సమయంలో తన మామయ్యల బాటలో పయనిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నాడు. ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం 20 లక్షల రూపాయల విరాళం అందించాడు సాయి దుర్గ తేజ్. అలాగే విజయవాడలోని అమ్మ అనాథ(శమంతో పాటు పలు సేవా సంస్థలకు భారీగా విరాళాలు ఇచ్చాడు. తాజాగా మరోసారి తన విశాల హృదయాన్ని చాటుకున్నాడీ మెగా హీరో. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆదివారం (సెప్టెంబర్ 29) ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ నిర్వహించిన పిల్లలకు వచ్చే గుండె రోగాల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నాడు సాయి దుర్గ తేజ్. తల్లి, సోదరుడు పంజా వైష్ణవ్ తేజ్ కూడా ఈ ప్రోగ్రాంలో సందడి చేశారు. ఈ సందర్భంగా అక్కడి పిల్లలతో గడిపారు సాయి దుర్గతేజ్ ఫ్యామిలీ. వారితో ముచ్చట్లు చెప్పుకుంటూ అందరూ కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగానే ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ కు 5 లక్షల రూపాయలు విరాళం అందించారు సాయి దుర్గ తేజ్. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు సాయి దుర్గ తేజ్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'మామయ్యల బాటలోనే మేనల్లుడు కూడా' అంటూ క్రేజీ కామెంట్లు చేస్తున్నారు.

# మహారాణి రుక్మిణీ దేవిగా రీతు వర్మ



అందంతో పాటు చక్కని ప్రతిభ గల తెలుగమ్మాయి రీతు వర్మ (Ritu Varma). పెళ్లి చూపులు, టక్ జగదీశ్, వరుడు కావలెను, కనులు కనులను దోచాయంటే వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రామిసింగ్ యంగ్ యాక్ట్రెస్ గా పేరు సంపాదించుకుంది. తెలుగుతో పాటు తమిళంలోనూ పలు క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తోంది రీతు వర్మ. ఆమె అప్ కమింగ్ రిలీజ్ 'స్వాగ్' తో (Swag) మరోసారి ప్రేక్షకుల్ని అలరించబోతోంది. ఈ సినిమాలో వింజామర వంశ మహారాణి రుక్మిణీ దేవి పాత్రలో రీతు వర్మ కనిపించనుంది. మహారాణి రుక్మిణీదేవి పాత్రతో ఆమె అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వాగ్ సినిమాలో వింజామర వంశ మహారాణి రుక్మిణీ దేవి పాత్రలో రీతు వర్మ కనిపించనుంది. మహారాణి రుక్మిణీదేవి పాత్రతో ఆమె అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వాగ్ లో రీతు వర్మ క్యారెక్టర్ హైలైట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేసేందుకు ఇష్టపడే రీతు వర్మ..మహారాణి రుక్మిణీదేవి పాత్ర కోసం ప్రత్యేకంగా సన్నద్ధమైంది. ఆమె ఎఫర్ట్ స్క్రీన్ మీద కనిపించబోతోంది. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. హాట్ స్టార్ కోసం ఓ వెబ్ సిరీస్ లో నటిస్తోంది. రీతు వర్మకు ఈ సిరీస్ డిజిటల్ డెబ్యూ కానుంది. శ్రీ విష్ణు హీరోగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో దర్శకుడు హసిత్ గోలి రూపొందించిన స్వాగ్ మూవీ అక్టోబర్ 4న థియేటర్స్ లోకి రానుంది.

## రామ్ చరణ్‌కు అరుదైన గౌరవం



మెగాస్టార్ చిరంజీవి తనయుడిగా తెలుగు సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు రామ్ చరణ్. మొదటి సినిమా నుండే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని శ్రమించాడు. తనదైన నటన, డ్యాన్సులు, యాక్షన్ మూమెంట్స్ మెగా పవర్ స్టార్ గా ఓస్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకున్నాడు. కోట్లాది మంది ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్నాడు. మగధీర తో పాన్ ఇండియా వైడ్ గా గుర్తింపు వచ్చే.. ట్రిపుల్ ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్ గా ఎదిగిపోయాడు రామ్ చరణ్. తాజాగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కు అరుదైన గౌరవం దక్కింది. మెగా కుటుంబం నుంచి ఇండస్ట్రీలో అడుగు రామ్ చరణ్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తన సినీ కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ మూవీ అందించారు. ఇక మగధీర, రంగస్థలం, ఆర్.ఆర్. ఆర్ సినిమాలలో చెర్రీ యాక్టింగ్ నెక్స్ట్ లెవెల్. తన నటనతో సినిమా ప్రేక్షకులను మెప్పించారు. ప్రస్తుతం గేమ్ ఛేంజర్ సినిమాలో నటిస్తున్న చరణ్ ఈ సినిమాలో ఐఏఎస్ ఆఫీసర్ రోల్ లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అయితే రామ్ చరణ్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో చరణ్ మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. తాజాగా అబుదాబిలో జరిగిన ఐఫా వేడుకల్లో మేడం టుస్సాడ్స్ మ్యూజియం వాళ్ళు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. త్వరలోనే ఈ విగ్రహ ఆవిష్కరణ ఉండబోతుందని తెలుస్తోంది. రామ్ చరణ్ క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్, పాపులారిటీ చూసి మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం నిర్వాహకులు ఈ మైనపు బొమ్మను ఏర్పాటు చేస్తున్నట్టు తెలుస్తోంది.




# ఐఫా 2024 లో తారల సందడి




దుబాయ్ వేదికగా ప్రతిష్టాత్మక ఐఫా అవార్డుల వేడుక అట్టహాసంగా జరిగింది. సౌత్ టూ నార్త్ సినీ తారలతో ఐఫా వేదిక అబ్బురపరిచింది. ఈ స్టార్ స్టడెడ్ ఈవెంట్ లో మణిరత్నం, సమంతా రూత్ ప్రభు, చిరంజీవి, AR రెహమాన్, నందమూరి బాలకృష్ణ, కీర్తి సురేష్ , రకుల్ , నాని, వంటి టాలీవుడ్ స్టార్స్ తో పాటు.. షారుక్ ఖాన్, షాహిద్ కపూర్, కృతి సనన్, అనన్య పాండే, ఐశ్వర్యారాయ్, విక్కి కౌశల్, ఏఆర్ రెహ్మాన్, ప్రభుదేవా, పలువురు తారలు సందడి చేశారు. IIFA అవార్డ్స్ 2024 తొలి రోజు సౌత్ సినిమాలకు, నటీనటులకు అవార్డులు ప్రదానం చేయగా.. రెండవ రోజు బాలీవుడ్ సినిమాలకు, నటీ నటులకు అవార్డులు అందించారు. ఇందులో సందీప్ రెడ్డి వంగా 'యానిమల్' ఉత్తమ చిత్రంతో పాటు పలు విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. బాలీవుడ్ కింగ్ షారుక్ ఖాన్ 'జవాన్ ' సినిమాకు ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు.

### ఐఫా 2024 విజేతలు

**ఔట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఆఫ్ ఇండియన్ సినిమా:** జయంతిలాల్, హేమా మాలిని
**అచీవ్‌మెంట్ ఆన్ కంప్లీటింగ్ 25 ఇయర్స్ ఇన్ సినిమా:** కరణ్ జోహార్
**ఉత్తమ విలన్:** బాబీ దేవోల్ (యానిమల్)
**ఉత్తమ నటి:** రాణీ ముఖర్జీ (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే)
**ఉత్తమ సహాయ నటుడు:** అనిల్ కపూర్ (యానిమల్)
**ఉత్తమ సహాయ నటి:** షబానా అజ్మీ (రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ )
**ఉత్తమ దర్శకుడు:** విదు వినోద్ చోప్రా (12th ఫెయిల్)
**ఉత్తమ కథ:** రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ
**ఉత్తమ సంగీతం:** యానిమల్
**ఉత్తమ కథ (Adapted):** 12th ఫెయిల్
**ఉత్తమ లిరికల్స్:** యానిమల్ (సిద్ధార్థ్-గరిమే, సత్రన్యాగ)
**ఉత్తమ గాయని:** శిల్పారావు (చెలియా-జవాన్)
**ఉత్తమ గాయకుడు:** భూపిందర్ బబ్బల్, అర్జన్ వ్యాలీ (యానిమల్)

# బాలయ్య కాళ్ళకు నమస్కరించిన బాలీవుడ్ బ్యూటీ



టాలీవుడ్ అగ్రనటుడు నందమూరి బాలకృష్ణ కాళ్లకు బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ నమస్కరించిన ఫొటోలు, వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అబుధాబిలో జరిగిన ఐఫా ఉత్సవం-2024లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ వేడుకకు దక్షిణాది నటీనటులతోపాటు బాలీవుడ్ తారలు కూడా హాజరయ్యారు. మణిరత్నం, సమంత, చిరంజీవి, బాలకృష్ణ, రానా దగ్గుబాటి, వెంకటేశ్, ఐశ్వర్యాయ్, షాహిద్ కపూర్, అనన్య పాండే, కృతి సనన్, కరణ్ జోహార్, జావేద్ అక్తర్, షబానా ఆజ్మీ వంటివారు హాజరై వేడుకకు గ్లామర్‌ను జోడించారు. తమిళ సినిమా పొన్నియన్ సెల్వన్‌లో నటనకు గాను ఉత్తమ నటి అవార్డును బాలయ్య చేతుల మీదుగా అందుకునేందుకు స్టేజిపైకి వచ్చిన ఐశ్వర్యరాయ్ తొలుత బాలయ్య పాదాలకు నమస్కరించారు. బాలయ్య ఆమె తలపై చెయ్యిపెట్టి ఆశీర్వదించారు. ఆ తర్వాతే ఐశ్వర్య అవార్డు అందుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను బాలయ్య అభిమానులు షేర్ చేస్తూ మురిసిపోవడంతోపాటు ఐశ్వర్య సింప్లిసిటీపై ప్రశంసలు కురిపిస్తున్నారు. గొప్ప నటి అయినప్పటికీ ఆమె తన ప్రవర్తనతో మరింత గొప్పగా ఎదిగారని కొనియాడుతున్నారు.

# గర్భం దాల్చిన వారు తెలుసుకోవలసిన విషయాలు

**విశ్వంభర, ఫీచర్:** గర్భం దాల్చిన మొదటి నెలలో, స్త్రీలకు తాము గర్భవతి అని కూడా తెలియదు. వైద్యులు మీ చివరి పీరియడ్ నుండి గర్భం యొక్క మొదటి నెలను లెక్కిస్తారు, కాబట్టి మొదటి రెండు వారాలలో, మీరు గర్భవతి అని మీకు తెలియకపోవచ్చు. అయితే, కొన్నిసార్లు ఋతు చక్రం మధ్యలో అండోత్సర్గము సంభవిస్తుంది, దీని వలన మనిషి యొక్క స్పెర్మ్ గుడ్డు(అండం)తో చేరి పిండాన్ని ఏర్పరుస్తుంది.

**గర్భం దాల్చిన మొదటి నెలలో శిశువు పెరుగుదల**

ఫలదీకరణం జరిగినప్పుడు, గుడ్డు అభివృద్ధి చెందుతుంది మరియు అనేక కణాలుగా విభజిస్తుంది. ఈ ప్రారంభ కణాల సేకరణను జైగోట్ అంటారు. చాలా రోజుల వ్యవధిలో, జైగోట్ ఫెలోపియన్ ట్యూబ్ నుండి గర్భాశయం వైపు వెళుతుంది, ఇది ప్రతి నెలా పీరియడ్స్ సమయంలో చేస్తుంది. గర్భాశయం యొక్క లైనింగ్ మృదువైనది, మెత్తగా మరియు పోషకాలతో నిండి ఉంటుంది, ఇది జైగోట్ యొక్క అమరికకు అనువైన ప్రదేశం. జైగోట్ గర్భాశయం యొక్క లైనింగ్‌పై అమర్చిన తర్వాత, మీరు గర్భవతి అవుతారు మరియు గర్భాశయం యొక్క లైనింగ్ పీరియడ్స్ రూపంలో షెడ్ చేయబడదు, అందుకే గర్భం దాల్చిన తర్వాత పీరియడ్స్ ఆగిపోతాయి. జైగోట్ గర్భాశయం యొక్క గోడలో ఇంప్లాంట్ అయినప్పుడు, దానిని బ్లాస్టోసిస్ట్ అంటారు. ఈ సమయంలో, ఇది ప్రాథమికంగా బియ్యం గింజ పరిమాణంలో ఉంటుంది. ఇది చాలా చిన్నది అయినప్పటికీ, దాని అవయవాలు మరియు ప్లాసెంటా ఏర్పడటం ప్రారంభమవుతుంది.

**గర్భం యొక్క మొదటి నెలలో శరీరంలో జరిగే మార్పులు**

చాలా మంది మహిళలకు, గర్భం యొక్క మొదటి సంకేతం ఋతుస్రావం లేదు. అయినప్పటికీ, మీరు ఇతర గర్భధారణ లక్షణాలను కూడా అనుభవించవచ్చు. ఇది కొంచెం గందరగోళంగా ఉంటుంది, ఎందుకంటే అనేక గర్భధారణ లక్షణాలు PMS లక్షణాలను పోలి ఉంటాయి.

**గర్భం ధరించిన తర్వాత కొన్ని సాధారణ లక్షణాలు**

వికారం మరియు తిమ్మిరి, స్పాటింగ్ లేదా ఇంప్లాంటేషన్ రక్తస్రావం, అలసట, రొమ్ము వాపు లేదా రొమ్ము నొప్పి, మూడ్ స్వింగ్స్.

కొంతమంది స్త్రీలు గర్భం దాల్చిన కొద్ది గంటల్లోనే తాము గర్భవతి అని తెలుసుకుంటారు, మరికొందరికి రుతుక్రమం వచ్చే వరకు అర్థం కాదు. ప్రతి స్త్రీ శరీర నిర్మాణం మరియు విధులు భిన్నంగా ఉండటం వల్ల ఇది జరుగుతుంది.

**గర్భం దాల్చిన మొదటి నెలలో తెలుసుకోవలసిన ముఖ్యమైన విషయాలు**

పిల్లల అభివృద్ధిలో మొదటి కొన్ని వారాలు చాలా ముఖ్యమైనవి. ఈ కాలంలో, అన్ని గర్భిణీ స్త్రీలకు ఫోలిక్ యాసిడ్ కలిగి ఉన్న మల్టీవిటమిన్లు లేదా విటమిన్లు ఇవ్వబడతాయి. ఫోలిక్ యాసిడ్ శిశువుకు స్పైనా బిఫిడా (దీనినే పగిలిన వెన్నెముక అని కూడా పిలుస్తారు) మరియు ఇతర న్యూరల్ ట్యూబ్ లోపాలు అభివృద్ధి చెందకుండా నిరోధిస్తుంది. DHS కలిగి ఉన్న ఒమేగా 3, ఈ సమయంలో మెదడు, గుండె మరియు కంటి అభివృద్ధికి కూడా ముఖ్యమైన పోషకం. మీరు గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, గర్భిణీ స్త్రీలు తీసుకునే అన్ని జాగ్రత్తలు మీరు తీసుకోవలసి ఉంటుంది, ఎందుకంటే మీరు నిజంగా గర్భవతి అని కూడా మీకు తెలియకపోవచ్చు. అంటే మీరు పొగాకు ఉత్పత్తులు, ఆల్కహాల్ లేదా పనికిరాని మందులను ఉపయోగించడం మానేయాలి. విషపూరిత పొగలకు దూరంగా ఉండండి. ఏదైనా ఔషధం తీసుకునే ముందు, ఒకసారి వైద్యుడిని సంప్రదించండి. ఫోలిక్ ఆసిడ్ మొత్తాన్ని నియంత్రించడానికి మీరు చేపల తీసుకోవడం మంచిది. చేపల్లో ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. గర్భధారణను గుర్తించడానికి ఇంట్లోనే ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకోవడం ఉత్తమ మార్గం. ఆ తర్వాత కూడా మీరు డాక్టర్‌తో మీ గర్భధారణను ఖచ్చితంగా తెలుసుకోవచ్చు. అది ధృవీకరించబడిన వెంటనే, మీ గర్భాధారణ సమయం తగిన జాగ్రత్తలు తీసుకోవడం మరియు మీ కోసం సరైన గైనకాలజిస్ట్ ను ఎంచుకోవడం ప్రారంభించండి.



Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com